తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

# ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

## త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి






తిరుపతి క్రైమ్, ఆగస్టు 15 ప్రభాతవార్త

తిరుపతిలో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎస్పి సుబ్బారాయుడు ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వంలోని వివిధ రంగాల ప్రదర్శనలను గౌరవ వందనాలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి జిల్లాలో చేసినటువంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఉపన్యసించారు. ఇందులో భాగంగా మొదటగా మనకు స్వాతంత్ర ప్రాప్తించడానికి కారుకులైన మన సమరవీరులకు జోహార్లు తెలుపుతూ జిల్లా ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో చేపట్టిన ఆంధ్ర రాష్ట్రం సంక్షేమ అభివృద్ధిలో వేగంగా అడుగులు వేస్తున్నారని అన్నారు. ప్రతి తెలుగువాడు రాష్ట్ర ముఖ్యమంత్రి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో అందరూ తోడుగా అండగా నిలవాలని కోరారు. వికసిత్ భారత్ 2047లో భాగంగా స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్లాన్ మార్గదర్శకాల మేరకు పేదరిక నిర్మూలన, రాష్ట్ర ఆదాయ పెంపు, సంపన్నమైన, సంతోషకరమైన, ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తోంది అని తెలిపారు. తిరుపతి జిల్లాలో టెంపుల్, బీచ్, రిసార్ట్ టూరిజం అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని దామినీడు వద్ద రూ.1,226 కోట్లతో తిరుపతి వన్ ప్రాజెక్టుకు 21 ఎకరాల భూమిని కేటాయించాం అని అన్నారు అలిపిరి, ఎస్వీ పురం ప్రాంతాల్లో రూ.440 కోట్లతో ఫైవ్‌స్టార్ లగ్జరీ రిసార్ట్ ఏర్పాటుకు 33 ఎకరాల భూమిని కేటాయించామని వివరించారు. దేవదాయ శాఖ మంత్రిగా అనేక సంస్కరణలు చేపట్టామని తెలిపారు. ప్రజలకు కేవలం హామీలు ఇవ్వడం మాత్రమే కాకుండా, రెండేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. 2019-24 మధ్య ఆర్థిక ఒత్తిడితో వెనుకబడిన రాష్ట్రం, గత రెండేళ్లలో ముఖ్యమంత్రి నాయకత్వంలో మళ్లీ అభివృద్ధి బాట పట్టింది. జీడీపీ వృద్ధి, పెట్టుబడులు, మూలధన వ్యయం గణనీయంగా పెరిగాయి అని వివరించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, మాజీ తుడా చైర్మన్ నరసింహ యాదవ్, ఇతర తెదేపా ముఖ్య నాయకులు, రెవెన్యూ, పోలీస్ శాఖలో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



80 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో శనివారం ఉదయం జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్. కార్యక్రమంలో జెసి ఆర్. గోవింద రావు, డిఆర్వో జి.నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు భరత్ నాయక్,శివ శంకర్ నాయక్, రామాంజునమ్మ, ట్రైని డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి, జిల్లా అధికారులు .. తిరుపతి కలెక్టరేట్, ప్రభాతవార్త

# అగ్రగామి జిల్లాగా తీర్చిదద్దడమే లక్ష్యంగా ముందడుగు

## రూ.23.80 కోట్ల పెట్టుబడితో 1,167 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు ఏర్పాటు
## చిత్తూరు జిల్లాను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దడానికి కృషి
## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండాను ఎగుర వేసిన మంత్రి సత్యకుమార్

చిత్తూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త:

చిత్తూరు జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దడానికి కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుని ముందడుగు వేస్తోందని రాష్ట్ర వైద్య విద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. చిత్తూరు పోలీసు శిక్షణా మైదానంలో శనివారం జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి సత్యకుమార్ యాదవ్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ పోలీసుల నుండి వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, జడ్పీ చైర్మన్ గోవిందప్ప శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్‌నాయుడు, డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు, కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎస్పీ తుషార్ డూడి, కడ పిడి వికాస్ మర్మత్, జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, ట్రైనీ కలెక్టర్ వెంకటేష్, జిల్లా రెవెన్యూ అధికారి మోహన్‌కుమార్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... ఆరోగ్య సమాజం ఆవిష్కరించడానికి జిల్లాలో సంజీవని ప్రాజెక్టు సమర్థవంతంగా అమలు చేస్తున్నాం. సంజీవని ప్రాజెక్టు కుప్పం నియోజకవర్గంలో 1 జులై 2025న ప్రారంభమైతే 23 మే 2026న సిఎం నారా చంద్రబాబునాయుడు ఈ ప్రాజెక్టును జిల్లా వ్యాప్తంగా ప్రారంభించారు. ప్రజల ఆరోగ్య సేవల రంగంలో సమర్థవంతంగా అందుబాటులో వుంటూ ప్రతి పౌరుడికి నిరంతర ఆరోగ్య సంరక్షణ అందేలా ఒక వినూత్నమైన సాంకేతికత ఆధారిత, ప్రజా కేంద్రీకృత పరివర్తనకు నాంది పలికింది. సంజీవని ప్రాజెక్టు ద్వారా 1,65,361 అపాయింట్‌మెంట్ కాల్స్ నిర్వహించి 85,212 కాల్స్‌కు విజయవంతంగా సేవలు అందించాం. ప్రజల నుండి సంజీవనికి 22,078 కాల్స్ అందాయి. ఈ ప్రాజెక్టు ద్వారా 2,31,052 మంది ప్రత్యక్ష లబ్దిదారులకు సంజీవని డిజిటల్ ఆరోగ్య సేవలు అందించాం.



- డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా పథకం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం రూ.43.6 కోట్ల ఖర్చుతో 21,977 మందికి శస్త్ర చికిత్సలు చేశాం. జననీ సురక్ష కార్యక్రమంలో ఈ ఆర్థిక సంవత్సరం 2,461 మంది గర్భవతుల్లో 1,583 మంది గర్భవతులకు సాధారణ ప్రసవవాలు జరిగేలా సేవలు అందించాం. జిల్లాలో కుప్పం మండలం గుడికొత్తూరు, తవణంపల్లి మండలం గాజులపల్లి, కార్వేటినగరం మండలం కత్తిరపల్లిల్లో మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రారంభించనున్నాం. ఆంధ్రప్రదేశ్-తమిళనాడు రాష్ట్రాల మధ్య వేగవంతమైన, సురక్షితమైన రవాణా సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో చిత్తూరు-తచ్చూరు 6 లేన్ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్‌ను రూ.3,210 కోట్ల ఖర్చుతో జిల్లాలో 116 కిమీ పనులు చేసి ప్రజలకు అందుబాటులో తీసుకువచ్చాం. - ఈ రహదారి ద్వారా చిత్తూరు నగరంలో భారీ వాహనాల రద్దీని తగ్గించడమే కాకుండా జిల్లా నుండి చెన్నై, బెంగళూరు, ప్రధాన పోర్టులు, పారిశ్రామిక ప్రాంతాలకు రవాణా మరింత



వేగవంతం, సురక్షితం, సౌకర్యవంతంగా మారనుంది.

- స్వయం సహాయక సంఘ సభ్యులు ఆర్థికంగా ఎదగడానికి ఫార్మలేజేషన్ ఆఫ్ మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రైజెస్(పిఎంఎఫ్ఎంఇ) పథకంలో సూక్ష్మ తరహా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల స్థాపనను ప్రోత్సహిస్తున్నాం. సీడ్ కాపిటల్ పథకం కింద 2025-26 సంత్సరంలో 384 మంది లబ్దిదారులకు ఒక్కొక్కరికి రూ.40 వేలు చొప్పున రూ.1.49 కోట్లు మంజూరు చేశామన్నారు.

# డిపిఓలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



తిరుపతి క్రైమ్, ఆగస్టు 15, ప్రభాతవార్త

తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. అనంతరం జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్రం లభించిందని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో దేశ సేవతో పాటు ప్రజా సేవకు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో నీతి, నిజాయితీ, క్రమశిక్షణతో పాటు రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. సమాజ శ్రేయస్సు, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో మరింత అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులు, సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు శ్రీనివాసుల, రవి మనోహర్ ఆచారి, శ్రీనివాసరావు సాయిధర్, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### అందరి సహకారంతో
# తిరుపతి నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తా...

## నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన ఎం.జయకృష్ణ

తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 15 ప్రభాతవార్త

పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతి నగరాన్ని అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేస్తానని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ నూతన కమిషనర్‌గా శనివారం జయకృష్ణ బాధ్యతలు స్వీకరించారు. నగరపాలక సంస్థ కార్యాలయం కు కుటుంబ సమేతంగా విచ్చేసిన ఆయనకు పూర్ణకుంభ స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన ఆయనకు వేద పండితులు వేద ఆశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ శ్రీవారి ఆశీస్సులతోనే తిరుపతి కమిషనర్ గా బాధ్యతలు చేపట్టానని, ఎంతో అదృష్టమని తెలిపారు. మునిసిపల్ విభాగంలో పనిచేయడం అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకుని అందరి సహకారంతో ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఒక టార్గెట్ పెట్టుకుని సమయ పాలన పాటిస్తూ నగర అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల కొరకు నిరంతరం పని చేస్తామని తెలిపారు. నగర అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు పుష్పగుచ్ఛాలు అందించి



అభినందించారు. మాజీ డిప్యూటీ మేయర్ ఆర్. సి. ముని కృష్ణ, అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రామచంద్ర రెడ్డి, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఏసిపి లు పార్వతిప్రియ, మూర్తి, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, ఉద్యానవన శాఖధికారి హరికృష్ణ, మేనేజర్ హాసీమ్, పలువురు అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు కమిషనర్ కు అభినందనలు తెలిపారు.

# సెప్టెంబర్ 4న జిఎస్ఎల్వి ఎఫ్ 17 ప్రయోగం

## - షార్ డైరెక్టర్ ముత్తు చెళియన్ వెల్లడి



సూళ్లూరుపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త:

ఇస్రో మరో భారీ ప్రయోగానికి సిద్ధమవుతున్నట్లు షార్ డైరెక్టర్ ఎస్ ముత్తు చెళియన్ వెల్లడించారు. శ్రీహరికోటలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. శ్రీహరికోట వేదికగా సెప్టెంబర్ 4వ తేదీ జిఎస్ఎల్‌విఎఫ్ 17 రాకెట్ ప్రయోగాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించి ఇస్రో శాస్త్రవేత్తలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. జిఎస్ఎల్‌విఎఫ్ 17 రాకెట్ ద్వారా ఈవో ఎస్ ఫైవ్ అనే ఉపగ్రహాన్ని కక్షలోకి పంపుతున్నట్లు చెప్పారు. రాకెట్ ప్రయోగానికి సంబంధించి కీలక సమావేశమైన మిషన్ రేడినెస్ రివ్యూ (ఎం ఆర్ ఆర్)ను శనివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం నుంచి క్రయోజనిక్ దశకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభించి లాంచ్ ప్యాడ్ వద్దకు కార్యక్రమం జరుగుతుందన్నారు. జిఎస్ఎల్వీ ఎఫ్ 17 ప్రయోగానంతరం జిఎస్ఎల్వి ఎఫ్ 18 ప్రయోగం ద్వారా ఎన్వీఎస్ 5 అనే ఉపగ్రహాన్ని కక్ష్యలోకి పంపే ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. వీటితో పాటు గగన్ యాన్ సంబంధించి జీవన్ మిషన్ వన్ ప్రయోగం ఉంటుందన్నారు. అలాగే నవంబర్‌లో పిఎస్ఎల్వి సి 63 ప్రయోగం జరుగుతుందని ముత్తు చళియన్ తెలిపారు. భవిష్యత్తులో ఇస్రో ఆధ్వర్యంలో మరిన్ని ప్రయోగాలు నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయని తెలిపారు.

# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

## - రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులకు మంత్రి సత్యకుమార్ భూమిపూజ

చిత్తూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త:

రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం సారథ్యంలోనే అభివృద్ధి, సంక్షేమం జరుగుతున్నాయని రాష్ట్ర వైద్యవిద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. చిత్తూరు నగరంలోని దర్గా సర్కిల్ నుండి ఇరువారం ఆంజనేయస్వామి ఆలయం వరకు పలమనేరు రోడ్డు విస్తరణ, అభివృద్ధి, సెంట్రల్ లైటింగ్, కాలువల నిర్మాణానికి శనివారం మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడు, కలెక్టర్ సుమిత్‌కుమార్‌లతో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులు మాట్లాడుతూ అంతర్గత, ప్రధాన రహదారుల అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి కృషి చేస్తున్నా మన్నారు. గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, ప్రజలకు సూపర్ సిక్స్ హామీలతో పాటు ఇతర సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చుడా ఛైర్‌పర్సన్ కఠారి



హేమలత, మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీశ్వర్‌నాయుడు, మాజీ ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, మాజీ మేయర్ అముద, మాజీ ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 3330 కోట్లతో అభివృద్ధి పనులు

## ఎమ్మెల్యే కురుగొండ్ల

వెంకటగిరి, ఆగస్టు 15 ప్రభాతవార్త:

నియోజకవర్గంలో 3330 కోట్ల రూపాయలతో రెండు సంవత్సరాలు కాలంలో అభివృద్ధి పనులు చేసినట్లు ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరి పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. రైతుల అభ్యున్నతి కోసం 700 కోట్ల రూపాయలతో ఆల్తూరుపాడు రిజర్వాయర్ పనులను త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. నియోజకవర్గంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వంలో పేదలను పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్ర రాజధానిని సింగపూర్ తరహాలో సీఎం చంద్రబాబు నాయుడు నిర్మిస్తున్నట్లు తెలిపారు. జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ తనుజ రెడ్డి, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ శిరీష, కోర్ట్ ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి విష్ణువర్మ, పోలీస్ స్టేషన్లో సీఐ రోశయ్య, ఏపీఆర్జేసీ కళాశాలలో జూనియర్ సివిల్ జడ్జి విష్ణువర్మ, 9వ ప్రత్యేక పోలీస్ పెట్టాలయంలో కమాండెంట్ ఈఎస్ సాయి ప్రసాద్ జాతీయ జెండాలను ఎగరవేశారు. మున్సిపల్ కమిషనర్ ఈగ కిరణ్, ఎంఈఓలు స్వర్ణ లక్ష్మి, కొండయ్య నాయుడు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శశికళ, ఏఎంసీ చైర్మన్ విశ్వనాథం, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, పటేల్ పార్టీ అధ్యక్షులు సత్య నారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు, నాయకులు శ్రీనివాసులు, ఆనంద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అశ్రునివాళి



కీ॥శే॥ వై. కొండా రెడ్డి గారు

40 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో, వేలాది విద్యార్థుల కలలకు ఊపిరిగా నిలిచి, పేద విద్యార్థుల తల్లితండ్రుల ఆశలకు చేయూతగా నిలిచి, విద్యార్థి ఆణిముత్యాలను ప్రపంచ నిర్మాతలుగా తీర్చిదిద్ది, రాయలసీమ ప్రాంత విద్యా ప్రస్థానంలో చెరగని సంతకంగా నిలచిన మీరు, నేడు తిరిగిరాని లోకాలకు తరలివెళ్ళారు.

మీరు భౌతికంగా మాకు దూరమైన మీ మధురస్మృతులు ప్రతిక్షణం మా మదిలో మెదులుతూనే ఉంటాయి.
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ....

గమనిక:
ది.16-08-2026 (ఆదివారం)
సి.గొల్లపల్లి సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ఆవరణలో మ॥ 2.00 నుండి 4.00 గం॥ల మధ్య దహనక్రియలు జరుగునని తెలియజేయడమైనది.

రాయలసీమ విద్యాసంస్థలు
SIDDARTHA ENGINEERING & MBA COLLEGE, C.GOLLAPALLI, TIRUPATI.

గమనిక:
ప్రజల సందర్శనార్థం పార్థివదేహం బైరాగిపట్టెడలోని "రాయలసీమ విద్యా సంస్థల ప్రాంగణం" లో 10-08-2026 వ తేది (ఆదివారం) మధ్యాహ్నం 12.00 గం॥ల వరకు ఉంచబడుతుంది.

16 CTR 2 fff:16 CTR 2 fff.qxd 8/15/2026 11:18 PM Page 1



## ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి

గుడిపాల, ఆగస్టు 15 ప్రభాతవార్త:



ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం మండల పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ రామ్మోహన్ వెల్లడించిన వివరాల మేరకు మండలంలోని పాపసముద్రం పంచాయతీ అడవిచేను గ్రామానికి చెందిన ప్రభాకర్ గ్రామంలోని చెరువు నుండి తమ పొలానికి ట్రాక్టర్‌లో మట్టి తీసుకెళ్తుండగా చెరువకు సమీపంలో మిట్టగా వున్న ప్రదేశంలో ట్రాక్టర్ వెళ్తున్న సమయంలో ట్రాక్టర్ వెనుక నుండి ద్విచక్రవాహనంపై అదే గ్రామానికి చెందిన ఆరుముగం(65) వస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ వెనుక చక్రం కింద పడ్డారు. ఈ ప్రమాదంలో ఆరుముగంకు తీవ్ర గాయాలు కావడంతో అతనిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించడానికి ప్రయత్నించారు. అయితే ఆరుముగం సంఘటనా స్థలంలోనే మృతి చెందాడు. ఈ మేరకు పోస్టుమార్టంను ఎస్ఐ రామ్మోహన్ పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎంపీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

చిత్తూరుహెల్త్, ఆగస్టు 15 ప్రభాతవార్త:

చిత్తూరు లక్ష్మీనగర్ కాలనీలోని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్స వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు జాతీయ జెండాను ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు రాజ్యంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## డిసిసిబిలో జాతీయ పతాకం ఆవిష్కరించిన చైర్మన్ అమాస

చిత్తూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త:



80 స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలో డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి జాతీయ పతాకంను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ అమాస రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఏడాది బ్యాంకు రూ.5 వేల కోట్ల వ్యాపారాభివృద్ధి లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరిగిందని, ఇందులో రూ.1,500 కోట్లు డిపాజిట్లు, రూ.3,500 కోట్లు వ్యవసాయ, వ్యవసాయేతర రుణాలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం మనోహర్‌గౌడ్, డిప్యుటీ జనరల్ మేనేజర్లు జెఎం లిల్లీ క్యాథరీన్, కె.వెంకటాచలపతి,ఎం.సురేష్‌బాబులు,అసిస్టెంట్‌జనరల్‌మేనేజర్లు, బ్యాంకు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రగతిలో యువతదే కీలకపాత్ర

**చిత్తూరుహెల్త్, ఆగస్టు 15 ప్రభాతవార్త:** దేశ ప్రగతిలో యువత కీలకపాత్ర పోషించాలని అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నితిన్ ఎం.అగార్కర్ పేర్కొన్నారు. అపోలో నాలెడ్జ్ సిటీలో శనివారం జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నితిన్ ఎం.అగార్కర్ జాతీయ జెండాను ఎగురవేశారు. 80 అడుగుల జాతీయ పతాకంను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో అపోలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ అనీల్‌కుమార్ ఎస్, ఏఐఎంఎస్ఆర్ డీన్ డాక్టర్ రమ్యా రామకృష్ణన్, వైస్ ఛాన్సలర్ సతీమణి డాక్టర్ అను నితిన్ నాగార్కర్, డీన్లు, విభాగాధిపతులు, ప్రొఫెసర్లు, అధ్యాపకులు, వైద్యులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రూరల్ యాక్షన్ సంస్థ చిట్టిబాబుకు సర్టిఫికేట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అవార్డు



*చిత్తూరుహెల్త్, ఆగస్టు 15 ప్రభాతవార్త:* జిల్లా పోలీసు శిక్షణా మైదానంలో శనివారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా రూరల్ యాక్షన్ సంస్థ చిట్టిబాబు సర్టిఫికేట్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ అవార్డు అందుకున్నారు. జిల్లాలో వినియోగదారులకు అవగాహన కల్పించడం, వారికి సలహాలు, సూచనలు ఇవ్వడం, అన్ని రంగాలలో తగు రీతిలో తనిఖీలు నిర్వహించి వినియోగదారులకు అందుబాటులో వుండటంతో చిట్టిబాబుకు ఈ అవార్డు లభించింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతుల మీదుగా చిట్టిబాబు అవార్డును అందుకోవడంతో పాలసముద్రం మండలం డివిపురం గ్రామంకు చెందిన వరదరాజులు, సంస్థ ఆర్గనైజర్ రాజ్యలక్ష్మీ, రుక్మిణి, కనక, గీత, జయంతి, భారతి, రాజేశ్వరి, వెంకటేశులు, సుబ్రమణ్యం యాదవ్, శేఖర్ రాజు, జిల్లా అధికారులు, మండల అధికారులు, ఎపిఓలు, ఎపిఎంలు తదితరులు అభినందించారు.

## వాడవాడలా ఎర్రజెండా రెపరెపలు



*పలమనేరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:* భారత దేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పలమనేరులో శనివారం ఘనంగా జరుపుకున్నారు. వాడవాడలా వివిధ ప్రభుత్వ, ప్రేవేటు కార్యాలయాల వద్ద ఎర్రజెండాలు రెపరెపలాడాయి. మున్సిపల్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే అమరనాథరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ కమీషనర్ లోకేష్, మాజీ కౌన్సిలర్లు, తెలుగుదేశం నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. అలాగే పలమనేరు పోలీస్ స్టేషన్‌లో సిఐ మోహన్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. మండల పరిషత్, అటవీశాఖ, ఇరిగేషన్, ఎక్సైజ్, ఆర్అండ్‌బి కార్యాలయాల వద్ద ఆయా అధికారులు, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల వద్ద ప్రిన్సిపాళ్ళు, హెచ్ఎంలు జాతీయ జెండాలు ఎగురవేశారు.

## పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ




*పలమనేరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:* స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం పలమనేరు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో వివిధ అసోసియేషన్ల ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. వెల్డర్స్ అసోసియేషన్, మేస్త్రీల సంఘం, కార్ పెయింట్స్ అసోసియేషన్, మెకానిక్‌ల సంఘం, ఎలక్ట్రికల్ సంఘం వారు దేశ భక్తిని చాటుతూ ర్యాలీ చేపట్టారు. ఎన్‌జిఓ భవనం ఎదురుగా నెహ్రూ విగ్రహం వద్ద మానవహారం ఏర్పాటు చేసి సంఘీభావం తెలిపారు. పరిరక్షణ సమితి అధ్యక్షుడునరసింహులు,ప్రధానకార్యదర్శి నారాయణ, నాయకులు జాఫర్, గజేంద్ర, అశోక్, అక్బర్ పాల్గొన్నారు.

## బహుజనుల అధ్వర్యంలో అంబేద్కర్‌కు ఘన నివాళి

*పలమనేరు, ఆగస్టు 15, ప్రభాతవార్త:*



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించారు. మదనపల్లె రోడ్డులోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి పూజలు చేశారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు శివాడి గోవిందయ్య, కత్తి శీను, చంద్రకుమార్, గణపతి, రాజా ,వెంకటపతి, ముబారక్, సాధిక్, పర్వేజ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు



**రామకుప్పం, ఆగస్టు15 ప్రభాతవార్త** మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆనిగానూరు, విజలాపురం, బందార్లపల్లి, బగళనత్తం, లింగాపురం, పంద్యాలమడుగు, గొల్లపల్లి, ననియాల, పిఎంకె తా ండా గ్రామాల్లో కూటమి నేతలు జెండాను ఎగురవేశారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో సైతం జెండావిష్కరణ జరిగింది. స్థానిక గ్రీన్ వా ్యలీ స్కూల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమాల్లో గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ మునస్వామి, జిల్లా నేత పత్ర నారాయణ, మండల అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ అధ్యక్షుడు ఆనందరెడ్డి, ఎంపిపి సులోచన గుర్రప్ప, నేతలు కామరాజునాయక్, సీతాపతి, రామూర్తి, వెంకటరామగౌడు, చిన్నికృష్ణ, కృష్ణనాయక్, విశ్వనాథ్, రఫీ, రవిరెడ్డి, రఘు, జయశంకర్, రామకృష్ణప్ప, శంకరాచలం, వెంకటాచలం పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అపోలో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్

రామకుప్పం, ఆగస్టు 15 ప్రభాతవార్త



మండలంలోని లింగాపురం హైస్కూల్లో పదవ తరగతి పరీక్షల ఫలితాల్లో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులకు దివంగత మాజీ సర్పంచ్ కోదండరెడ్డి కుటుంబీకులు నగదు బహుమతులు అందించారు. అభిరామ్, శ్రీలేఖ అనే విద్యార్థులకు చెరో ఐదువేల నగదు అందించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

శాంతిపురం, ఆగస్టు 15 ప్రభాతవార్త



మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాల యాలు, పాఠశాలలు, ఆటోస్టాండ్‌ల వద్ద ప్రజలు సంబరాలు చేశారు. మండల కార్యాలయం వద్ద టిడిపి మండల అధ్యక్షుడు ఉదయ్‌కుమార్, జడ్పీ టిసి శ్రీనివాసులు, పిఎసిఎస్ ఛైర్మన్ గోపాల్ జాతీ య జెండాను ఎగురవేశారు. పిఎసిఎస్ కార్యా లయం వద్ద ఛైర్మన్ గోపాల్, సిఐఒ శివారెడ్డి,చీమనపల్లి పాఠశాలలో యూనిట్ ఇన్‌చార్‌జ గిరిధర్, రాళ్లబూదుగూరు స్కూల్‌లో రెస్కో డైరెక్టర్ బసవరాజు, యూనిట్ ఇన్‌చార్జ్ మణి పతాకాన్ని ఎగురవేశారు. పరమహంస విద్యాలయలో ప్రిన్సిపాల్ ఆజాద్ హుసేన్ జెండా ఎగరేశారు. కార్యక్రమాల్లో ఎంపిడిఒ ఎపిఆర్ కుమార్, తహాశీల్దార్ తనూజ, ఎంఇఒ పాండియన్, దాము, మంజునాథ్, విడిఒలు, విఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.అలాగే స్థానిక తుమ్మిశిరోడ్డులో ఉన్న నోబుల్ స్కూల్ విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఫ్లాష్‌మాబ్ కార్యక్రమంను తుమ్మిశిరోడ్డు సర్కిల్‌లో చేపట్టారు. దేశభక్తి గీతాలకు నృత్య ప్రదర్శనలు చేశారు.స్కూల్ ఛైర్మన్ సురేష్‌కుమార్, ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, ఉపాధ్యా యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అకడమిక్ కన్‌స్ట్రక్టర్ల నియామకాలు

శాంతిపురం, ఆగస్టు 15 ప్రభాతవార్త

మండలంలోని ప్రభుత్వ, జడ్పీ, మండల పరిషత్ పాఠశాలలో 2026-27విద్యా సంవత్సరంకు 26 అకడమిక్ ఇన్‌స్ట్రక్టర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు ఎంఇఒలు పాండియన్, చంద్రమ్మ తెలిపారు. ఎస్జీటి (తెలుగు)16పోస్టులు, ఉర్దూ 2, ఎస్ఎ 6 పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 21వతేది లోగా విద్యాశాఖ కార్యాలయంలో దరఖాస్తులు అందించాలన్నారు. ఎస్ఎలకు నెలకు రూ 12500లు, ఎస్‌జిటిలకు నెలకు రూ 10వేల వేతనం అందుతుందన్నారు. మరిన్ని వివరాలకు మండల విద్యాశాఖ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

## అభివృద్ధికి మారుపేరు సిఎం చంద్రబాబు

శాంతిపురం, ఆగస్టు 15 ప్రభాతవార్త



అభివృద్ధికి మారుపేరు సిఎం చంద్రబాబు అని కుప్పానికి దేశంలోనే గుర్తింపు తెచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందని యూనిట్ ఇన్‌చార్జ్ గిరిధర్ పేర్కొన్నారు. శనివారం వెంకటాపురం గ్రామంలో ఆయన ఇంటింటికీ తెదేపా కార్యక్రమం చేపట్టారు. సిఎం చంద్రబాబు కుప్పం రాకముందు ఎలా ఉండేది ఇప్పుడు ఎలా ఉందో తెలుసుకోవాలన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెదేపాను ఆదరించాలని కోరారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేతలు చంద్ర, రుద్రప్ప, చలపతి, సంతోష్, నాగరాజు, గంగరాజు, మురుగేష్, శంకర్, శ్రీనివాసులు, రమణ పాల్గొన్నారు.

## కుప్పం ఎంపిడిఒ కార్యాలయంకు ఏడు ప్రశంసాపత్రాలు

కుప్పం, ఆగస్టు 15 ప్రభాతవార్త



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కుప్పం ఎంపిడిఒ కార్యాలయంలో విధులు చేపట్టే ఏడుమందికి జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, కడ పి.డి. వికాస్ మర్మత్‌లు ప్రశంసాపత్రాలు అందించినట్లు ఎంపిడిఒ రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. డిప్యూటీ ఎంపిడిఒ విజయ్‌కుమార్‌రెడ్డి, టైపిస్ట్ రాము నాయక్, విడిఒలు మురళీకృష్ణ, శ్రీనివాస్, నరేష్‌బాబు, శ్యామరాజ్, విఇఎ ప్రశాంత్‌లకు ప్రశంసాపత్రాలు అందాయన్నారు. ఈస ందర్భంగా ఉద్యోగులను ఎంపిడిఒ అభినందించారు.

## విలువలతో కూడిక విద్యను విద్యార్థులు నేర్చుకోవాలి



**వెదురుకుప్పం,ఆగస్టు 15 ప్రభాతవార్త :** త్యాగం, ఐక్యత, క్రమశిక్షణ,విలువలతో కూడిన విద్యను విద్యార్థులు నేర్చుకోవాలని వెదురుకుప్పం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివశంకరయ్య పిలు పునిచ్చారు. మండల కేంద్రంలోగల ఉన్నత పాఠశ లఆవరణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్క రించుకుని త్రివర్ణ పతాకం ఆవిష్కరించి ఘనంగా వందన సమర్పణ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని పుర వీధుల్లో 200 అడుగుల జాతీయ జెండాతో నిర్వహించిన ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్రీడలు, ఆటలు, వ్యాసరచన, వక్తృత్వం పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపిడివో పురుషోత్తం, మండల విద్యాశాధికారి దామోదరం, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా ముువ్వన్నెల జెండా రెపరెపలు

వెదురుకుప్పం, ఆగస్టు 15 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని తహాశీల్ధార్ కార్యాలయంలో తహాశీల్దార్ బాబు ఆధ్వర్యంలో, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి నాగరాణి, వెలుగు కార్యాలయంలో ఎపియం పరుశురామ రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐనవీన్‌బాబు, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయాధికారిణి వనిత, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నిర్మల కుమారి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ శారద,గ్రామ సచివాలయలలో కార్యదర్శుల ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి పుత్తూరు రాధికపురంధర్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తాహాశీల్దారు శీతారాంకు ఉత్తమసేవాపురస్కారం



గుడుపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త

గుడుపల్లి మండలంలో తామాశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న శీతారాం ఆగష్టు 15న ఉత్తమ సేవాపురస్కారం మంత్రి సత్యకుమార్ యాదవ్ చేతులమీదుగా అందుకున్నారు.విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచిన ఆయనకు ఉన్నతాధికారులు ఆయన ప్రతిభను గుర్తించి ఉత్తమ సేవాపురస్కారం అందించారు.

## తవణంపల్లెలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తవణంపల్లె, ఆగస్టు 15 ప్రభాతవార్త:** భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం మండలంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా తొడతర జడ్పీ హైస్కూల్‌లో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు, ఎమ్మెల్యే కలికిరి మురళీ మోహన్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి,తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మాధవరాజు,పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రమేష్‌బాబు, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏఓ జి.ప్రవీణ్, పీహెచ్‌సీలో డాక్టర్ కేశవనారాయణ, అరగొండ మేజర్ గ్రామ పంచాయతీలో పీడీఓ సురేష్‌బాబు, ఐరాల క్రాస్ శ్రీవినాయక విద్యామందిర్ పాఠశాలలో కరస్పాండెంట్ ఆర్.గణపతినాయుడు, అమరరాజా విద్యాలయంలో అమరరాజా సంస్థల ఫౌండర్ ఛైర్మన్ గల్లా రామచంద్రనాయుడులు జాతీయ జెండాను ఎగుర వేశారు. అలాగే మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ కారా ్యలయాలు, ఆస్పత్రులు, ప్యాక్టరీలలో ఆయా సంస్థల అధిపతులు జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ భారతి మధుకుమార్, ఎంపీడీఓ హరిప్రసాద్‌రెడ్డి,సచివాలయ,వివిధ శాఖల సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

**ఐరాలలో...**

***ఐరాల ఆగస్టు 15 ప్రభాతవార్త :*** మండలంలో 80వ స్వాతంత్ర్యదినోత్సవ వేడులకను శుక్రవారం అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చింతం మోహన్, తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రామకృష్ణ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ చంద్రవేఖర్‌రెడ్డి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. అలాగే మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు, సర ్పంచ్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించి మిఠాయిలు పంచిపెట్టారు.

## పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

తవణంపల్లె, ఆగస్టు 15 ప్రభాతవార్త:



పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్‌లు అన్నారు. శనివారం ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్‌రావు, ఎమ్మెల్యే మురళీమోహన్‌లు మండలంలో సుడిగాలి పర్యటనలు నిర్వహించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ముందుగా తొడతరలో మాజీ ఎమ్మెల్యే ఎన్‌పీ వెంకటేశ్వర సొంత నిధులతో ఏర్పాటు చేసిన మినరత్ వాటర్ ప్లాంట్‌ను ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రారంభోత్సవం చేశారు. అలాగే తొడతర జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిలుగా పాల్గొని మువ్వన్నెల జెండాను ఎగుర వేశారు. అనంతరం ముచ్చుకాలువ రోడ్డును వారు ప్రారంభించారు. ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు, ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, మాజీ ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, మండల టీడీపీ అధ్యక్షుడు వెంకటేశ్వర చౌదరి, బంగారుపాళ్యం మార్కెట్ కమిటీ అధ్యక్షుడు భాస్కర్‌నాయుడు,అరగొండ, తవణంపల్లె సింగ్‌విండోల ఛైర్మన్‌లు ఎ.రంజిత్‌రెడ్డి, అమరేంద్రనాయుడు, తహశీల్దార్ మాధవరాజు, ఎంఈఓ హేమలతలతో పాటు పలువురు నాయకులు, పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు పలమనేరు, కుప్పం,

## త్యాగధనుల పోరాట ఫలితమే స్వాతంత్ర్యం

కుప్పం, ఆగస్టు 15 ప్రభాతవార్త




త్యాగధనుల పోరాట ఫలితమే దేశ స్వాతంత్ర్యమని కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పేర్కొన్నారు. 80వ స్వాత ంత్ర్య దినోత్సవ వేడుకలను కడ కార్యాలయం వద్ద శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని కడ పి.డి. లాంఛన ంగా ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయుల కృషితోనే స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. అనంతరం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విధుల్లో ప్రతిభ చూపిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమాల్లో కడ పి.డి.సతీమణి,ఐఆర్ఎస్ అధికారిణి శ్రీమతి ప్రియ, ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, సిఎం పిఎ శ్రీకాంత్, కడ ఎపిడి శ్రీనివాసులురాజు, తహశీల్దార్ రమేష్‌బాబు, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్,ఏరియా ఆస్పత్రి వైస్‌ఛైర్మన్ భాగ్యలక్ష్మి త్రిలోక్, కడ సభ్యులు సుగుణమ్మ, సతీష్, మండల పార్టీ అధ్యక్షులు రాజగోపాల్, సుబ్బు, వెంకటరమణ, రెస్కో డైరెక్టర్లు ఆర్ముగం, శివతేవర్,కార్పోరేషన్ డైరెక్టర్లు తిరుమగళ్, బాబు, నేతలు డాక్టర్ వెంకటేష్, సత్యేంద్రశేఖర్, శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయిలో అవార్డు పొందిన ఎక్సైజ్ సిఐ

కుప్పం, ఆగస్టు 15 ప్రభాతవార్త



స్వాతం త్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కుప్పం ఎక్సై జ్ సిఐ నాగరాజ రాష్ట్రస్థాయిలో అవార్డు పొందారు. శనివారం విజయవాడలో ఆయన రాష్ట్ర ఎక్సై జ్ శాఖ కమీషనర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. విధి నిర్వహణలో ఆయన చూపిన ప్రతిభను గుర్తించి అవార్డును అందించారు.

## ఉత్తమ పురస్కారం అందుకున్న డిఎస్పీ పార్థసారథి

కుప్పం, ఆగస్టు 15 ప్రభాతవార్త



విధి నిర్వహణలో ప్రతిభ చూపిన కుప్పం డిఎస్పీ పార్థసారథి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం ఉత్తమ సేవా పురస్కారంను అందుకున్నారు. చిత్తూరులో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి సత్యకుమార్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా ఎస్పీ తుషార్ డూడీ చేతుల మీదుగా ఆయన పురస్కారం అందుకున్నారు.

## సిఎం చంద్రబాబుతోనే అభివృద్ధి..సంక్షేమం

కుప్పం, ఆగస్టు 15 ప్రభాతవార్త



సిఎం చంద్రబాబునాయుడుతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యపడుతుందని టిటిడి బోర్డుసభ్యుడు వైద్యం శాంతారాం పేర్కొన్నారు. శనివారం నడిమూరు పంచాయతీ బోదగుట్టపల్లి గ్రామంలో ఆయన ఇంటింటికీ తెదేపా కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం ప్రాంతం అభివృద్ధి సిఎం చంద్రబాబు చలవేన న్నారు. గ్రామ గ్రామానికి రోడ్లు, స్కూళ్లు, వీధిలైట్లు, తాగునీటి ట్యాంకులు ఏర్పాటుచేయించారన్నారు. అర్హులకు సూపర్ సిక్స్ పథకాల్లో లబ్ధి కలిగిస్తున్నారన్నారు. కుప్పం ప్రజలకు మేలు చేస్తున్న సిఎం చంద్రబాబును మరింత ఆదరించాలని కోరుతూ కరపత్రాలు పంచారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లోకేష్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

## బాలికలకు ఆర్థికసాయం అందజేత

కుప్పం, ఆగస్టు 15 ప్రభాతవార్త



మండలంలోని మిట్టపల్లి జడ్పీహైస్కూల్‌లో కుప్పం నియోజకవర్గ కురబకుల అధ్యక్షుడు లీలా వెంకటేష్ అధ్వర్యంలో కెనరాబ్యాంక్ 2 మేనేజర్ బాలరాజు, క్యాషియర్ శ్రీరామయ్యలు ఉత్తమ ప్రతిభ చూపిన బాలికలకు నగదు బహుమతిని అందించారు. 6-10తరగతులు చదువుతున్న విద్యలో ప్రతిభ చూపుతున్న ఒక్కో తరగతిలో ఒక్కో విద్యార్థినికి ఐదువేల వంతున 25వేల సాయం అందించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ హైదర్ వలీ, సీనియర్ నేతలు చలపతి, రఘుపతి, పంచాయతీ పార్టీ అధ్యక్షుడు మంజునాథ్, నేతలు బాలకృష్ణ, కనకరాజ్, దామోదరం, ధనశేఖర్, సోమశేఖర్, చంద్రశేఖర్, షబ్బీర్ బాషా, గోవిందరాజులు, సామిడి పాల్గొన్నారు.

## అనాథశవానికి మాజీ సర్పంచ్‌చే అంత్యక్రియలు



కుప్పం, ఆగస్టు 15 ప్రభాతవార్త

గుడుపల్లె రైల్వే స్టేషన్‌లో అపస్మారకస్థితిలో ఉన్న ఓ గుర్తు తెలియని వ్యక్తి కుప్పం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందాడు. ఇతనికి సంబంధించి ఎవరూ రాకపోవడంతో శనివారం డికెపల్లి మాజీ సర్పంచ్ డికెపల్లి మణి అధ్వర్యంలో జిఆర్‌పి పోలీసులు ఘనంగా అంత్యక్రియలు నిర్వహించారు. అనాథ శవానికి అంత్యక్రియలు చేపట్టిన మాజీ సర్పంచ్ డికెపల్లి మణిని స్థానికులు అభినందించారు.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు సాధించాలి

కుప్పం, ఆగస్టు 15 ప్రభాతవార్త



విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాలు సాధించాలని సిఎం చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి శ్రీకాంత్ సూచించారు. శనివారం మండలంలోని టి.సదుమూరు హైస్కూల్‌లో జరిగిన స్వాత ంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా విద్యలో ప్రతిభ చూపిన లోకేష్ అనేవిద్యార్థికి ఐదువేల నగదు బహుమతి మరో ఇద్దరు విద్యార్థులకు సైతం నగదు బహుమతులు అందించారు. కార్యక్రమంలో కడ సభ్యుడు రామచంద్ర, మాజీఎంపిపిపిసిసాంబశివం, మాజీ రెస్కో డైరెక్టర్ మోహన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉర్దూ పాఠశాలలో నీటి సమస్యకు పరిష్కారం

కుప్పం, ఆగస్టు 15 ప్రభాతవార్త



స్థానిక కొత్తపేటలో ఉన్న ప్రభుత్వ ఉర్దూ పాఠశాలలో నీటి సమస్యనేతల చొరవతో పరిష్కారమైంది. సమస్యను కడ పి.డి. వికాస్ మర్మత్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన తగు చర్యల నిమిత్తం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరావును ఆదేశించారు. కమీషనర్ ప్రత్యేక చొరవ చూపి పైపెలైన్లు బాగు చేయించి పాఠశాలకు నీటి సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టారు. కడ పి.డి. వికాస్ మర్మత్, కమీషనర్ శ్రీనివాసరావుకు నేతలు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌చార్జ్ కన్నన్, మాజీ ఎంపిటిసి కృష్ణన్, ఖదీర్, హరినాథ్ గౌడ్, ఉదయ్‌కుమార్, రియాజ్, ఇస్మాయిల్, దిలీప్ పాల్గొన్నారు.

## కడ అధికారులు..సిబ్బందికి ప్రశంసా పత్రాలు

కుప్పం, ఆగస్టు 15 ప్రభాతవార్త

విధి నిర్వాహణలో చూపిన ప్రతిభకు కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ (కడ) పరిధిలో పనిచేస్తున్న పలువురు అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవం నాడు మంత్రి సత్యకుమార్, జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్, కడ పిడి వికాస్ మర్మత్ ప్రశంసాప త్రాలు అందజేశారు. తహశీల్దార్ శివయ్య, ఎస్ఓ లక్ష్మీకాంత్, ఎఓ హేమమాలిని, ఎఆర్‌పిసి నటరాజనాయుడు, డిపిఓ దీప, డ్రైవర్ కాశీ విశ్వనాథ్, కార్యాలయ సబార్డినేట్ జయప్రకాష్‌లకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

## పదిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు నగదు పురస్కారం

గుడుపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త



మండలంలోని కస్తూరిబా గురుకుల పాఠశాలలో 10వతరగతిలో ఉత్తమ మార్కులు తెచ్చుకున్న జి.గీతా, నీతు అనే ఇద్దరు విద్యార్థులకు మండల మాజీ అధ్యక్షుడు యన్.హేమాంబర్ గౌడు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్తులకు మొదటి బహుమతి, 5000 రూపాయలు,రెండవ బహుమతి 2500రూపాయలు బహుమతిగా పంపిణీచేశారు .ఈకార్యక్రమంలో నేతలు మండల అధ్యక్షుడు సుబ్రమణ్యం, రాష్ట్ర వాల్మీకి డైరెక్టర్ బాబునాయుడు,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బారికేడ్లను ఢీకొన్న కారు..మహిళకు తీవ్రగాయాలు

బైరెడ్డిపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త



బెంగళూరు – చెన్నై జాతీయ రహదారిలో స్థానిక టోల్‌గేట్ సమీపంలో వేకువజామున ఓ కారు బారికేడ్లను ఢీకొంది. దీంతో పుష్పావతి (55) అనే మహిళకు తీవ్రగాయాలయ్యాయి. ఆమె కొడుకు, కోడలు, మనవరాలికి స్వల్పగాయాలు తగలడంతో 108సిబ్బంది చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కారు ముందరి భాగం దెబ్బతింది.

## సబ్‌స్టేషన్‌కు ఎమ్మెల్యే అమర్ భూమిపూజ

బైరెడ్డిపల్లి, ఆగస్టు 15ప్రభాతవార్త



మండలంలోని గొల్లచీమనపల్లి సమీపంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌కు ఎమ్మెల్యే అమరనాథ్‌రెడ్డి భూమిపూజ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో సబ్‌స్టేషన్ నిర్మాణంతో రైతులకు విద్యుత్ సమస్యలు తీరుతాయన్నారు. అలాగే ఎస్సీ,ఎస్టీ, బిసిలకు సోలార్ విద్యుత్‌లను సైతం పంపిణీ చేస్తోందన్నారు. ఎసీ స్,ఎస్టీలకు ఉచితంగా అందించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## వంద అడుగుల జాతీయ జెండా ప్రదర్శన

బైరెడ్డిపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక సరస్వతి హైస్కూల్ విద్యార్థులు వంద అడుగుల జాతీయ జెండాను ప్రదర్శించి ర్యాలీ చేపట్టారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కోదండరెడ్డి యాదవ్ అధ్వర్యంలో ఈ ర్యాలీ కొనసాగింది. ఈసందర్భంగా విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలు అలరించాయి.

## ప్రతిభకు ప్రశంసా పత్రాలు

*ఓబులవారిపల్లి ఆగస్టు 15 ప్రభాతవార్త*




ఓబులవారిపల్లి తాసిల్దార్ ఆకుల సిద్దేశ్వర రావు ప్రతిభను గుర్తించి జిల్లా ఉన్నతాధికారులు పట్టం కట్టారు. ఎన్నో సంవత్సరాలుగా రెవిన్యూ శాఖలో డిప్యూటీ తాసిల్దారుగా విధులు నిర్వహిస్తూ అంకిత భావంతో పనిచేస్తున్న ఆయనకు ఓబులవారిపల్లి తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన విధులను మెచ్చి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా శనివారం కలెక్టర్ కార్యాలయంలో ప్రసంశాపత్రాన్ని అందజేశారు. పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు అన్ని శాఖల అధికారులు అభినందనలు తెలియజేశారు

## ఎందరో పుణ్యమూర్తుల ప్రాణ త్యాగఫలమే...

*ఓబులవారిపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార* ఓబులవారిపల్లి మండలం తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో 8వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. జండా వందన కార్యక్రమాలు పూర్తి చేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఎంపీపీ చీరల నాగమ్మ తాసిల్దార్ సిద్దేశ్వర రావు ఎంపీడీవో రాజేంద్ర పిఓపిఆర్డి రామ్మోహన్ రెడ్డి ఓబులవారిపల్లి ఎస్సై సుజన్ కుమార్ వాసుదేవ రెడ్డి ఎంపీ బాబుల్ రెడ్డి రమేష్ నాయుడు గజేంద్రనాయుడు సుబ్బరాజు అన్ని శాఖల అధికారులు పంచాయతీ అధికారులు ఉపాధి హామీ అధికారులు పాల్గొన్నారు. అలాగే చిట్వేలి పరిధిలో పనిచేస్తున్న ఎస్ బి హెడ్ కానిస్టేబుల్ హేమాద్రి కి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు అందులో డివిజన్ లో పనిచేస్తున్న నలుగురు ఎస్సైలకు ఉత్తమ సేవలకు గాను వారికి వారి సేవలను గుర్తించి ఉత్తమ సేవా పురస్కారాలు అందించారు



## నాటి త్యాగమూర్తుల శ్రమే.. నేటి స్వాతంత్ర్యం

*రైల్వేకోడూరు రూరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త*



నాటి త్యాగమూర్తులు చేసిన కృషియే నేటి స్వాతంత్ర ఫలాలను అనుభవిస్తున్నామని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపనంద రెడ్డి అన్నారు. శనివారం రైల్వేకోడూరు మండలంలోని రాఘవరాజాపురం టిడిపి కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవం కార్యక్రమాలను నిర్వహించారు. త్యాగమూర్తుల సేవలను ప్రతి ఒక్కరూ గుర్తించి వారి అడుగుజాడలను ఎంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి, సూరప రాజు పల్లి మాజీ సర్పంచ్ సూరపురాజు సుబ్బరాజు, శేఖర్ రాజు, శివారెడ్డి, తిరుపతి శేఖర్, ఉంగరాల సురేంద్ర కుమార్, ముంతాజ్ మెహతాజీ బేగం, చెన్నరాజుపోడు సుంకేసుల రెడ్డి బాబు, రామరాజు, పుష్పలత, తిప్పన రాజశేఖర్, రాజారెడ్డి, మధుసూదన్ రాజు, డీకే ఆర్, ఆకేపాటి సుకుమార్ రెడ్డి, మాజీ టిడిపి అధ్యక్షులు పందేటి వెంకటరామరాజు, వాసు దేవ రెడ్డి తో పాటు నియోజకవర్గానికి చెందిన టిడిపి శ్రేణులు పాల్గొన్నారు.

## ఫలించిన నూరేళ్ల నాటి గ్రామస్తుల కోరిక...

*రైల్వేకోడూరు రూరల్ ఆగస్టు 15(ప్రభాతవార్త)::* రైల్వేకోడూరు మండలంలోని అంబేద్కర్ నగర్ పుట్టి దాదాపు 100 సంవత్సరాలు దాటిన ఆ ఊరిలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టాలని ఉద్దేశంతో ఎన్నో కలలు కన్నా నేపథ్యంలో ఎట్టికేళ్లకు 80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎట్టికేళ్లకు అంబేద్కర్ విగ్రహాన్ని అతిరథ మహారథుల మధ్య గ్రామస్తులు విగ్రహాన్ని లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ జడ్జి గుర్రప్ప చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభించి అనంతరం గ్రామస్తుల ఐక్యమత్యంతో పాల్గొన్న వారికి భోజన వసతులను ఏర్పాటు చేసి ఎంతోకాలంగా ఎదురుచూసిన అంబేద్కర్ విగ్రహ చిరకాల కోరికగా గ్రామస్తులు నేటితో విజయవంతంగా ప్రారంభించుకున్నారు.



## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

*చిట్వేలి, ఆగస్టు 15 ప్రభాతవార్త:*



80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్వో నరసింహారావు మండల రెవెన్యూ కార్యాలయం వద్ద రెవెన్యూ, పోలీస్ సిబ్బందితో కలిసి జెండా వందనం చేశారు. ఎంపీడీవో శ్రీనివాసులు సిబ్బందితో కలిసి కార్యాలయంలో జెండా ఎగురవేశారు. స్థానిక ఎస్సై వినోద్ కుమార్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సిబ్బందితో కలిసి జండా వందనం చేశారు. అటవీ శాఖ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజ్ అధికారి పి.ధీరజ్ తమ సిబ్బందితో కలిసి జండా వందనం చేశారు. వ్యవసాయ అధికారి సుధాకర్ తమ సిబ్బందితో కలిసి వ్యవసాయ కార్యాలయం వద్ద జెండా వందనం చేశారు. పిహెచ్‌సీ వైద్యులు డాక్టర్ శివ ప్రసాద్ గౌడ్ తమ సిబ్బందితో కలిసి పిహెచ్సి నందు జండా వందనం చేశారు. టిడిపి మండల బాధ్యుడు కాకర్ల నాగార్జున కార్యాలయంలో, మరియు పలు గ్రామాలలో నాయకులతో కలిసి త్రివర్ణ జండా ఎగరవేశారు. స్థానిక ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం దుర్గరాజు ఆధ్వర్యంలో, అక్షర పాఠశాలలో హెచ్‌ఎం రాయి స్రవంతి ఆధ్వర్యంలో, శ్రీ సాయి వికాస్ పాఠశాల లో కరస్పాండెంట్ తిరుమల రెడ్డయ్య ఆధ్వర్యంలో, ఎన్ జి ఎస్ పాఠశాలలో కరస్పాండెంట్ లతా లావణ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఆయా కార్యాలయాల సిబ్బంది, పాఠశాలల సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజలు, మీడియా మిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవం

పెనగలూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చక్రం పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం కమిటీ చైర్మన్ సావిత్రమ్మచే జండా వందనం గావించి ఘనంగా ఎన్సీసి విద్యార్థులచే వందనం స్వీకారముతో స్వాగతం పలికారు. అలాగే ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లేబాకు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో విద్యార్థులను మెడల్స్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బి. హరి ప్రసాద్, బాషా, సుదర్శనం, పరిమళ కృష్ణకుమారి, ప్రమీల, మహేంద్ర, నరసింహులు, నాగరాజులు తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**విజయపురం, ఆగస్టు 15 ప్రభాతవార్త:** విజయపురం మండలంలోని మల్లారెడ్డి కండ్రిగగ్రామానికి చెందిన టి.వెంకటేశులకు శనివారం 76,740 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ అందించారు. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి బాబుయా దవ్, జనసేన మండల నాయకుడు సమరసింహారెడ్డి ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపిక



నారాయణవనం, ఆగస్టు 15 ప్రభాతవార్త : 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నారాయణవనం మండలం నుంచి జిల్లా స్థాయి ఉత్తమ అవార్డులకు పలువురు ఎంపికైనారు. సముదాయం విద్యుత్ సబ్ స్టేషన్‌లో షిఫ్ట్ ఆఫరేటర్‌గా పని చేస్తున్న తిరువట్యంకు చెందిన బాబు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికైనారు. అలాగే వెలుగు పథకంలో ఎపిఎంగా పని చేస్తున్న ధనంజయరెడ్డి జిల్లా స్థాయి అవార్డుకు ఎంపికై జిల్లా కలెక్టర్ వేంకటేశ్వర్ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. పుత్తూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ సిఐ బి మురళి మోహన్ రాష్ట్ర స్థాయి అవార్డుకు ఎంపికై విజయవాడలోని కమీషనర్ శ్రీధర్, డైరెక్టర్ రాహుల్ చేతుల మీదుగా శనివారం అవార్డును అందుకున్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో సిహెచ్ఓగా పనిచేస్తున్న హరినాథ్ ఉత్తమ జిల్లా స్థాయి అవార్డుకు ఎంపికైనారు. పుత్తూరు విద్యుత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కోనేటి శోభ ఉత్తమ అవార్డుకు ఎంపికైనారు. అవార్డులు రావడం పట్ల పలువురు అభినందించారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**తిరుపతి కలెక్టరేట్, ఆగస్టు 15 ప్రభాతవార్త :** రాస్ మహిళా సంఘాల ఆధ్వర్యంలో దాసరి మఠం ఏరియా తిరుపతి నందు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాస్ సంయుక్త కార్యదర్శి ఎం.మమత పాల్గొని జాతీయ పతకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కెనరా బ్యాంక్ మేనేజర్ మణికుమార్ మాట్లాడుతూ వ్యాపార కార్యక్రమాలు చేపట్టుటకు మహిళలకు అవసరమైన పెట్టుబడులు ఎటువంటి తనఖా లేకుండా అందించబడునని తెలియజేసారు. అనంతరం లబ్దిదారులకు బెడ్ షీట్లు, చేతి కర్రలు, పంపిణీ చేయడం జరిగినది. దాదాపు 200వందల మంది మహిళలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో పొదుపు సంఘాల ప్రాజెక్టు డైరెక్టర్ .వీ.నాగరాజు మరియు రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేవీబీపురంలో ఘనంగా స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు



**కేవీబీపురం, ఆగస్టు 15 ప్రభాతవార్త:** మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో, కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ చేసి స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేవీబీ పురం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఓబయ్య జెండా ఆవిష్కరణ చేశారు. సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ ప్రకాష్ నాయుడు,ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మాలతి, ఎంపీపీ రాయదుర్గం మునిలక్ష్మి నందకుమార్ చేత జెండా ఆవిష్కరణ చేయించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ స్పందనరెడ్డి జెండా ఆవిష్కరించారు. అలాగే ప్రైవేటు పాఠశాలలో, భారత్‌గ్యాస్ కంపెనీ, భారత్ పెట్రోల్‌బంకు వద్ద రాష్ట్రముదిరాజ్ సంఘం డైరెక్టర్ మాజీ ఎంపీపీ తెరణి ధనంజయలురెడ్డి జెండా ఆవిష్కరణ చేసి స్వాతంత్ర్య ఫలాల గురించి వివరించారు.

## జెడ్పీ పాఠశాలలో ఎమ్మెల్యే జెండా ఆవిష్కరణ



**కేవీబీపురం, ఆగస్టు 15 ప్రభాతవార్త:** మండలంలోని ప్రభుత్వ జడ్పీ హైస్కూళ్ళలో, ఏపీ మోడల్ స్కూలులో, కస్తూరిబా గాంధీ విద్యాలయ స్కూలులో స్వాత్రంత్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ఆదిమూలం పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే ఇంటర్ విద్యార్థుల కోసం నిర్మించిన నూతన తరగతి గదుల భవనాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు దిశా నిర్దేశం స్పూర్తిదాయక ప్రసంగం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శేషశాయి పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు

పుత్తూరురూరల్,ఆగస్టు 15 ప్రభాతవార్త:



పుత్తూరు పట్టణంలోని శేషసాయి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇన్‌చార్జి కరస్పాండెంట్ ఇంద్రజిత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. 550 అడుగుల జాతీయ పతాకంతో పురవీధుల్లో విద్యార్థులు, అధ్యాపకులుచే శోభయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రమేష్, జయప్రకాష్, సుబ్బయ్య, మనోజ్,శారద, నరసింహన్, భాను, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వడమాలపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త:



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వడమాలపేట మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ జరీనా జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీస్ వందనం స్వీకరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిపి విజయలక్ష్మి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ హరీష్ హరీష్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా చిలకం ఈశ్వర ప్రసాద్‌రెడ్డి

విజయపురం, ఆగస్టు 15 ప్రభాతవార్త:



జాతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గంలో చిత్తూరు జిల్లా నగరి నియోజకవర్గ పరిధిలోని విజయపురం మండలానికి చెందిన చిలకం ఈశ్వర ప్రసాద్‌రెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఒక ప్రకటన విడుదల చేశారు. చిలకం ఈశ్వరప్రసాద్ రెడ్డి వరుసుగా ఐదు పర్యాయాలు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా కొనసాగుతున్నారు. ఆయన తండ్రి చిలకం రామచంద్రారెడ్డి బీజేపీ ఆవిర్భావం నుంచి పార్టీ అభ్యున్నతికి కృషి చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు పనిచేశారు. ఆయన మరణానంతరం కుమారుడు బీజేపీలోని యాక్టివ్‌గా ఉన్నారు. నూతనంగానియమితులైన ఈశ్వర్ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం బీజేపీ నిరంతరం పని చేస్తుందని, తన వంతు కూడా ప్రజాసేవలో కొనసాగుతానని స్పష్టం చేశారు.

## ఏఎంసీ చైర్మన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు

నాగలాపురం, ఆగస్టు 15 ప్రభాతవార్త:



నాగలాపురం ఏఎంసీ కార్యాలయ ఆవరణలో చైర్మన్ ఎస్.దామోధరం అధ్యక్షతన జాతీయజెండా ఆవిష్కరించారు. మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమా లలు వేసి నివాళులర్పించారు. అలాగే డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేసివారి త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం జడ్పీహెచ్ఎస్ స్కూలు, స్వర్ణగ్రామాలు ఆ కార్యాలయాల వద్ద జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్‌చైర్మన్ మురళి, డైరెక్టర్లు సుబ్రహ్మణ్యం, మధు, జనసేన నాయకులు రాజేశ్వరన్, ప్రభు, ఏఎంసీ సెక్రటరీ గుణశేఖర్, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## రేణిగుంట వైద్యునికి ప్రతిష్టాత్మక అవార్డు

రేణిగుంట, ఆగస్టు 15 ప్రభాతవార్త




మండలంలోని అన్నాసంపల్లె వైద్యుడు డాక్టర్ ముచ్చెలి ముని శంకర్ రెడ్డి కి తిరుపతి బర్డ్స్ ఆసుపత్రిలో ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు టిటిడి ఎగ్జిక్యూటివ్ అధికారి చేతుల మీదుగా అతి ప్రతిష్టాత్మకమైన అవార్డును శనివారం అందుకున్నారు. ఎంతోమంది రోగులకు అత్యుత్తమమైన వైద్య సేవలు అందించినందుకు ఆయన ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఇతను మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు అన్నాసంపల్లి భాస్కర్ రెడ్డి కుమారుడు కావడం విశేషం.

# తిరుపతి డివిజన్

## ఎందరో వీరుల త్యాగఫలితమే ఈనాటి స్వాతంత్రం

తిరుపతి కార్పొరేషన్, ఆగస్టు 15 ప్రభాతవార్త



ఎందరో వీరుల త్యాగఫలితమే ఈనాటి మన స్వాతంత్రానికి కారణమని, వారి అడుగు జాడల్లో అందరూ నడవాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో శనివారం నిర్వహించిన 80స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ (ఎఫ్.ఏ.సి.) శారదా దేవిలు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఎందరో వీరులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడడం వల్లే మనకు స్వాతంత్రం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పరసారత్నం, రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్ర, ఏపియుఎఫ్ఐడిసి మెంబెర్ చందన, మాజీ కార్పొరేటర్ నారాయణ, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఏసిపి లు పార్వతి ప్రియ, మూర్తి, డి.ఈ. లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడకలు

నింద్ర, ఆగస్టు 15 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని యంపిడిఓ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పురష్కరించుకొని యంపిపి రెడ్డివారి భాస్కర్‌రెడ్డి,తహాశీల్దారు కార్యాలయంలో తహాశీల్దారు ఈశ్వర్,సిఐ కార్యాలయంలో సిఐ భాస్కర్,యస్ఐ కార్యాల యంలో యస్ఐ మల్లికార్జున్, ఎమ్మార్సీ కార్యాలయంలో మండల విద్యాశాఖాధికారి వసుమతి, వ్యవసాయ కార్యాలయంలో ఎఓ తులసిరామ్ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి2 శ్రీధర్‌రాజు, వెలుగు సిసి లక్ష్మయ్య, ఎయస్ఐ యేసయ్య, ఆర్‌యస్ డిటి లీలవతి, విఆర్ఓలు, పంచాయితీ కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఆర్ఐ అవార్డు అందుకున్న ప్రభాకర్

నింద్ర,ఆగస్టు 15 ప్రభాతవార్త



80వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా చిత్తూరులో జరిగిన కార్యక్రమంలో నింద్ర మండల తహాశీల్దారు కార్యాలయంలో ఆర్ఐ ప్రభాకర్ రాష్ట్ర ఆరోగ్యశాఖా మంత్రి సత్యప్రకాష్ చేతుల మీదగా,కలెక్టర్ సమక్షంలో ఉత్తమ ఆర్ఐ అవార్డు అందుకున్నారు. నింద్ర తహాశీల్దారు ఈశ్వర్, సిబ్బంది హర్షం వ్యక్తం చేసారు.

## సాయి సుధా స్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తిరుపతిరూరల్, ఆగస్టు15 ప్రభాతవార్త:



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం తుమ్మలగుంట నలందనగర్‌లోని సాయి సుధా ఇంగ్లీషు మీడియం స్కూల్లో ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ సుధారాణి ముఖ్యఅతిధిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవవందనం చేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ వెంకటకృష్ణ, మేనేజర్ రాజశేఖర్, ఉపాధ్యాయులు రేవతి, కీర్తి, శారద, రాధ, ధనలక్ష్మీ, భార్గవి, శకుంతల, ఆశీఫా, రమాదేవి, విజయతేజ, రంగస్వామి,విజయబాబు, కళ్యాణి, నీరజ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## త్యాగధనుల స్పూర్తితో దేశ ప్రగతికి పాటుపడాలి

ఎమ్మెల్యే పులివర్తి నాని

తిరుపతిరూరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త:



తిరుపతిరూరల్ తహశీల్దార్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా హాజరై, జాతీయజెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం గావించారు. అనంతరం తహశీల్దార్ కార్యలయ సిబ్బంది, పోలీసు సిబ్బంది, కూటమి నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే పులివర్తి నాని మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో తిరుపతిరూరల్ తహశీల్థార్ జనార్ధన్‌రాజు, డిప్యూటీ తహశీల్థార్ జయంత్‌కుమార్, రీ సర్వే డిటి మోహన్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రఘువర్మ, సర్వేయర్ హేమంత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికశాఖ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తిరుపతిరూరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త:



కార్మిక శాఖ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. సహాయ కార్మిక కమీషనర్ యస్.చిన్న లాలప్ప జెండా వందనం గావించారు. భవన నిర్మాణ కార్మికులను గుర్తించి వారికి గుర్తింపు కార్డులను అందజేయాలని కార్మికశాఖ అధికారులను కోరారు. కార్మికశాఖలో అమలవుతున్న సంక్షే మ పథకాలు కార్మికులందరికి అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్మిక అధికారులు యం.ప్రవీణ్‌కుమార్, జి.రంగనాథ్, కే.హేమాచారి, జె.శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైతుబజార్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తిరుపతిరూరల్, ఆగస్టు15 ప్రభాతవార్త:



తిరుపతి రైతుబజారులో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏస్టేట్ ఆఫీసర్ అనిల్ జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యంరెడ్డి, రైతులు, వ్యాపారులు పాల్గొన్నారు.

## ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలమే

-తిరుపతిరూరల్ మండలాధ్యక్షుడు మాధవరెడ్డి

తిరుపతిరూరల్, ఆగస్టు 15 ప్రభాతవార్త:



ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్దించిందని తిరుపతిరూరల్ మండలా ధ్యక్షుడు విడుదల మాధ వరెడ్డి అన్నారు. తిరుపతిరూరల్ ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్క రించి, జెండా వందనం గావించారు. ఈ కార్యక్రమంలో ఏఓ రంగనాథ్, డిప్యూటీ ఎంపిడిఓ పియన్.మణి, ఎంపిటిసిలు జైకర్ తదితరులు పాల్గొన్నారు.

## సమరయోధుల పోరాట ఫలితమే దేశానికి స్వాతంత్రం : జడ్పీటీసీ

నారాయణవనం, ఆగస్టు 15 ప్రభాతవార్త :



మన నేతలు చేసిన తిరుగుబాటు వల్లే దేశానికి స్వతంత్ర రావడం జరిగిందని జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్‌కుమార్‌లు తెలిపారు. శనివారం 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వద్ద జాతీయజెండా ఎగరవేశారు. మండల కంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం, తహశీల్దారు, విద్యాశాఖ, ఆరోగ్యశాఖ, విద్యుత్‌శాఖ, ఐకెపి, ఇజిఎస్, పోలీస్‌స్టేషన్, సచివాలయాలు, జాతీయ బ్యాంకుల వద్ద జాతీయ జెండాలను ఎగురవేశారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సిబ్బంది అందరు పాల్గొన్నారు.

## పెళ్లకూరులో మువ్వన్నెల జెండా రెపరెపలు



పెళ్లకూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త: మండలంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలును పెళ్లకూరులో స్థానికంగా ఉన్న తహసిల్దార్ కార్యాలయం నుంచి స్కూలు విద్యార్థులతో కలిసి కూటమి ప్రభుత్వ నాయకులు కార్యాలయ సిబ్బంది త్రివర్ణ పథకాలు చేబుని ర్యాలీగా స్థానిక పోలీస్ స్టేషన్ వరకు భారత్ మాతాకు జై అంటూ జేజేలు పలుకుతూ ర్యాలీ నిర్వహించారు. శిరసనం బెడులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు స్థానికంగా ఉన్న అమ్మన్ ట్రై పరిశ్రమవారు విద్యార్థులకు స్కూల్ బ్యాగులను, విద్యార్థులకు ప్రోత్సాహాలును అందజేశారు.

## ఉత్తమ సేవలకు ప్రతిభా పురస్కారాలు

పెళ్లకూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త : ప్రతి సంవత్సరం స్వాతంత్ర దినోత్సవ నాడు ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి అందించే ప్రతిభా పురస్కారాలను మండలంలో స్థానికంగా ఉన్న తహసిల్దార్ కార్యాలయంలో ఉత్తమ సేవలు అందించిన దానికి కాను ప్రతిభా పురస్కారాలను మండలానికి చెందిన వీఆర్ఏ గురునాథం, సర్వేయర్ అఖిలేష్, వీఆర్వో శివ, జూనియర్ అసిస్టెంట్ అమలకు ఆర్డీవో చేతుల మీదుగా ప్రతిభా పురస్కారాలను అందుకున్నారు.

## 6వ తరగతి విద్యార్థులను దత్తత తీసుకున్న ఉపాధ్యాయుడు



చిట్టమూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త: ఆరూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థుల ప్రతిభను మెచ్చి పాఠశాలలో హిందీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు జడ చలపతి స్వయంగా తన సొంత ఖర్చులతో విద్యార్థులకు ప్రత్యేక బహు మతులు అందజేసి అభినందించారు. అంతే కాకుండా విద్యార్థులకు మరింత ప్రోత్సాహం అందించాలని ఉద్దేశంతో ఆరవ తరగతి విద్యార్థులు అందరినీ తాను దత్తతకు తీసుకుంటున్నట్లు ప్రకటించారు. జడ చలపతిని గ్రామస్తులు తోటి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా సహ ప్రదోనోపాధ్యాయులు హిందీ పండిట్ చలపతి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తాను ఎల్లవేళలా ముందు ఉంటానన్నారు. ఉపాధ్యాయులు చలపతి ప్రకటించిన నిర్ణయంతో గ్రామంలో ఉన్న రాజకీయ పార్టీ నేతల సైతం పార్టీలకతీతంగా ఆయన సేవలను కొనియాడారు.

## వాకాడులో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



వాకాడు, ఆగస్టు 15 ప్రభాతవార్త: మండలంలోని ప్రభుత్వ కార్యాలయంలోని, పాఠశాలలోని జెండాను ఎగరవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహసిల్దార్ కార్యాలయంలోని తహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ జండా ఎగరవేసారు. అదేవిధంగా మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలోనే జడ్పిటిసి సభ్యులు గౌస్ రామకృష్ణ జండాన్ని ఎగరవేశారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్, పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ నిఖిల్, ఎస్ఏఎల్సి ప్రభుత్వ పాఠశాలలో హెడ్ మాస్టర్ ప్రవీణ్ కుమార్, సెయింట్ పాల్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సుమంత్ కుమార్, కొండూరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో టిడిపి మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, దుగ్గరాజుపట్నం జడ్పీ హైస్కూల్లో ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో పాఠశాలలో జెండాను ఎగరవేశారు.

## డీవీ సత్రంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



దొరవారిసత్రం, ఆగస్టు 15 ప్రభాతవార్త: మండలం లోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో శనివారం 80వ స్వాతంత్ర్య సందర్భంగా ఆయా శాఖ అధికారులు, ఉపాధ్యాయులు ఘనంగా త్రివర్ణ పతాకం ఎగురవేసి వందనం చేసి దేశ భక్తిని చాటుకున్నారు. అలాగే పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ జివి చౌదరి ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి విద్యార్థు లకు మిఠాయిలు పంచిపెట్టారు. తహసీల్దార్ రాజేంద్రం, ఎంపీడీఓ గోవర్ధన, ఎస్సై జీవీ చౌదరి, వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి, వివిధ శాఖ అధికారులు కృష్ణయ్య, మునిరాజు, ఉషారాణి, జగదీష్, వరప్రసాద్ పాల్గొన్నారు.

– ఎంపీఈఓకి ప్రశంసా పత్రం

నెలబల్లి గ్రామ సచివాలయంలో విధులు నిర్వహించే వ్యవసాయ శాఖకు చెందిన ఎంపీఈఓ గ్రేస్ జోసెఫ్‌కు తిరుపతిలో జిల్లా వ్యవసాయాధికారి ప్రసాద్ రావు చేతుల మీదుగా ప్రశంసా అందజేశారు. పలువురు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## వికాసిత్ భారత్ 2047 లక్ష్యంగా పనిచేయాలి

**- షార్ డైరెక్టర్ ముత్తు చళియన్**



సూళ్లూరుపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త: వికాసిత్ భారత్ 2047 లక్ష్యంగా పెట్టుకొని భారతదేశం అన్ని రంగాల్లో పురోగతిని సాధించేందుకు మనందరం కృషి చేయాలని షార్ డైరెక్టర్ ఎస్. ముత్తు చళియన్ అన్నారు. శనివారం సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ శ్రీ హరికోటలోని స్పేస్ సెంట్రల్ స్కూల్ మైదానంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర దిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాటాలతో స్వాతంత్రం వచ్చిందని అప్పటినుంచి భారతదేశ ఎన్నో సవాళ్లను ఎదుర్కొని ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న దేశాలలో ముందంజలో ఉందని ఆయన చెప్పారు. 1970 దశకంలో వ్యవసాయంపై ఆధారపడిన దేశంగా ఉండి, 80 నుంచి 90 దశకం వరకు పారిశ్రామిక అభివృద్ధి దిశగా పయనించిందన్నారు. 2000 నుంచి 2015 వరకు సాఫ్ట్వేర్ రంగంలో పరిణితి సాధించిందని చెప్పారు. ఇస్రో సాధిస్తున్న అంతరిక్ష విజయాలు ఆదిత్య, చంద్రయాన్ ప్రయోగాలు భారతదేశ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిఐఎస్ఎఫ్ సిబ్బందికి అవార్డులను ప్రధానం చేశారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శ్రీహరికోటలోని సిఐఎస్ఎఫ్ దళాలు నిర్వహించిన వివిధ విన్యాసాలు, పెరేడ్ కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో షార్‌అసోసియేట్ డైరెక్టర్ జి రమేష్ బాబు, ఎస్సార్ డిప్యూటీ డైరెక్టర్ టీవీ రమణారెడ్డి, ఎస్ఎంసిపిసి డిప్యూటీ డైరెక్టర్ ఎం ప్రసాద్, టిఎల్‌వి ప్రాజెక్ట్ డైరెక్టర్ పి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగధనులను స్ఫూర్తిగా తీసుకోవాలి : ఎమ్మెల్యే నెలవల



సూళ్లూరుపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త: స్వాతంత్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించి అమరవీరులుగా పేరుందిన త్యాగధను లను స్ఫూర్తిగా తీసుకొనినేటి యువత పనిచేయా లని స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ సూచించారు. శనివారం సూళ్లూరుపేటలోని ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మాట్లాడుతూ భారతదేశ అభివృద్ధి చెందాలంటే నేటి యువత ప్రధాన భూమిక పోషించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి. దేవేందర్ రెడ్డి, ఏఎంసిచైర్మన్ ఆకుతోట రమేష్, శ్రీ చెంగాళమ్మ ఆలయఅభివృద్ధి కమిటీసభ్యులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, పి. మాధవ నాయుడు, డీఎస్పీ చెంచు బాబు, తడ తాసిల్దార్ రవికుమారి తదితరులు పాల్గొన్నారు.

**- మువ్వన్నెల జెండా రెపరెపలు**

సూళ్లూరుపేటలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రైవేట్, ప్రభుత్వసంస్థల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జడ్జిపి సంయుక్త, మున్సిపాలిటీలో కమీషనర్ కె. చిన్నయ్య, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ శైలకుమారి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వై. వెంకటేశ్వరరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాసులురెడ్డి జాతీయ జెండాను ఎగురువేశారు. అలాగే వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వివిఎస్ఎస్‌సి డిగ్రీ కళాశాల లోని విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేశారు. బిజెపి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురువేసి స్వీట్స్ పంపిణీ చేశారు. శ్రీహరికోట రిటైర్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ సైనికులు షార్ రి టైర్ ఉద్యోగిమధు సింగ్ జాతీయ జెండాని ఎగరవేశారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి నేతలు బెజవాడ విజయమ్మ, నూతలపాటి శ్రీనివాసులు, కిరణ్ కుమార్ గౌడ్, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మయ్య, ధర్మ ప్రసాద్, సూళ్లూరుపేట సిఐ ఎం మురళీకృష్ణ, తడ ఎస్సై కొండప్ప నాయుడు, వాసవి వనిత క్లబ్‌కి చెందిన సాయిరాం, గణేష్, బాలకృష్ణ, గౌతమి ఇస్కాన్ ఇన్చార్జి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు కంప్యూటర్ సామాగ్రి వితరణ



సూళ్లూరుపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త: ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఆచార్య భరద్వాజ సేవా సంస్థ దాతృత్వంతో 50 వేల రూపాయలు విలువచేసే కంప్యూటర్ సామగ్రిని శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాపులూరు శ్రీనివాసరెడ్డికి అందజేశారు. కంప్యూటర్ సామగ్రితో పాటు విద్యార్థులకు ఐడి కార్డులు, క్రీడా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య భరద్వాజ సేవా సంస్థ సభ్యులతో పాటు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వపు విద్యార్థులు ఎల్ శ్రీనివాసులు, అనిల్ రెడ్డి, డాక్టర్ కేఎస్ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



తడ, ఆగస్టు 15 ప్రభాతవార్త : తడ మండలం ప్రజా పరిషత్ కార్యాలయం నందు 80వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా నిర్వహిం చారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేఖర్ నాయక్ ఎంపీపీ రఘు, తడ సొసైటీ మాజీ చైర్మన్ గండవరం సురేష్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కుప్పంపాటి వెంకటేష్, రవి, కోదండం, ఏపిఎం రాజారెడ్డి, ఏపీఓ నాగరాజు, కార్యాలయం సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి దశనుండి దేశభక్తితో మెలగాలి



తడ, ఆగస్టు 15 ప్రభాతవార్త : అక్కంపేట మోడల్ స్కూల్ నందు శనివారం 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జునరావు, తడ మండల బిజెపి అధ్యక్షులు చిల్లకూరు తేజరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## డాక్టర్ మునుస్వామి విగ్రహ ఆవిష్కరణ



తడ, ఆగస్టు 15 ప్రభాతవార్త : కీర్తిశేషులు సిమ్స్ వైద్యులు డాక్టర్ కారణి మునుస్వామి కొద్ది రోజులు క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం అందరికి తెలిసిందే వైద్యరంగంలో వారు చేసిన సేవ ఎనలేనివి ఎందరో నిరుపేదలకు ప్రాణదాతగా నిలిచారు. మంచికి మారుపేరుగా పేదల వైద్యుడిగా గుర్తింపు సంపాదించారు. వారి జ్ఞాపకాలు వారు చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోయేలా వారి స్వగ్రామం తడ మండలం మాంబట్టు గ్రామంలో శనివారం కుటుంబ సభ్యులు గ్రామస్తులు ఆధ్వర్యంలో డాక్టర్ కారిణి మునుస్వామి విగ్రహ ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.

## కానిస్టేబుల్ సుధాకర్‌కు ఉత్తమ సేవా పథకం



తడ, ఆగస్టు 15 ప్రభాతవార్త : విధి నిర్వహణలో అంకిత భావంతో క్రమశిక్షణతో విశిష్ట సేవలు అందిస్తున్న తడ పోలీస్ స్టేషన్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ సుధాకర్ కు ఉత్తమ సేవా పథకం అందుకున్నారు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తిరుపతిలో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు చేతుల మీదగా ఉత్తమ సేవా పథకం అందుకున్నారు.

## మాదకద్రవ్యాలు నిషేధంపై అవగాహన



వాకాడు, ఆగస్టు 15 ప్రభాతవార్త: మాదక ద్రవ్యాలు నిషేధంపై విద్యార్థులులకు వాకాడు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ అవగాహన కల్పించారు. శనివారం వాకాడు గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవేర్నెస్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ మాదాక ద్రవ్యాలు చట్టరీత్యా నేరమని, మీ దృష్టికి మాదకద్రవ్యాలు డ్రగ్స్, గంజాయి ఎవరైనా తెచ్చిన చెప్పిన వెంటనే మాకు తెలియజేయాలని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ రషీద్, ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్, ఎక్సైజ్ సిబ్బంది గురుకుల పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరుని కళ్యాణం

వాకాడు, ఆగస్టు 15 ప్రభాతవార్త: మండల పరిధిలోని బాలిరెడ్డిపాలెం గ్రామంలో సీనియర్ రాజకీయ నాయకుడు, వైకాపా సిఇసి సభ్యుడు కొడవలూరు దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం అత్యంత వైభవంగా, కమనీయంగా తిరుమల తిరుపతి దేవస్థానం పండితుల వేదమంత్రోత్సవాలు మధ్య వంద లాది భక్తుల నడుమ కళ్యాణం అత్యంత వైభవంగా జరిగినది. ఈ కళ్యాణోత్సవానికి వాకాడు, కోట, చిట్టమూరు మండలాలు కాకుండా నెల్లూరు, గూడూరు, అనేక ప్రాంతాల నుండి వెంకటేశ్వర స్వామి భక్తులు విచ్చేశారు. కళ్యాణోత్సవానికి విచ్చేసిన భక్తులందరికీ కొడవలూరు దామోదర్ రెడ్డి తీర్థ ప్రసాదాలు అందించారు. ప్రముఖులలో వెంకటగిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నేదురమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎంఎల్సి మేరిగ మురళీధర్, పలువురు వైసీపీ నాయకులు, పలువురు పార్టీ నాయకులు, కొడవలూరు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## కాణిపాకంలో ఘనంగా సాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కాణిపాకం, ఆగస్టు 15 ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో శుక్రవారం భారత 80వ సాత ంత్ర్యదినోత్స వేడుకలను శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్థానిక ఈఓ కార్యాలయ భవనంపై ఆలయ ఈఓ కె. పెంచల కిషోర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సెక్యూరిటీ సిబ్బంది నుండి గౌరవవందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు సుబ్బారెడ్డి అనుసూయ, ఏఈఓ హరిమాధవరెడ్డి, సూపరెండెం ట్‌లు వాసు, దివాకర్‌రెడ్డి, అర్చకులు, వేదపండితులు, దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## వై. కొండారెడ్డి మృతి విద్యారంగానికి తీరని లోటు



తిరుపతి విద్య, ఆగస్టు 15 ప్రభాతవార్త: ప్రముఖ విద్యావేత్త, రాయలసీమ విద్యాసంస్థల అధినేత వై. కొండారెడ్డి మృతి పట్ల పలువురు విద్యావేత్తలు, విద్యార్థులు, విద్యారంగ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేశారు. విద్యను సామాజిక బాధ్యతగా భావించి వేలాది మంది పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందిస్తూ వారి భవిష్యత్తుకు బాటలు వేసిన విద్యా ప్రదాతగా కొండారెడ్డి సేవలను కొనియాడారు. ఎందరో నిరుపేద విద్యార్థులకు అండగా నిలిచి, ఉన్నత విద్యకు మార్గదర్శకుడిగా నిలిచిన ఆయన సేవలు చిరస్మరణీ యమని పేర్కొన్నారు. ఆయన మృతి రాయలసీమ విద్యారంగానికి, విద్యార్థి లోకానికి తీరని లోటని అన్నారు. విద్యారంగానికి ఆయన చేసిన సేవలు, ఆశయాలు భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. కొండారెడ్డి మృతి పట్ల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి కూడా తీవ్ర దిగ్భ్రాంతి, ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని, కొండారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షి ంచారు. అంత్యక్రియలు ఆదివారం: వై. కొండారెడ్డి అంత్యక్రియలు ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల మధ్య తిరుపతి రూరల్‌లో సీ గోల్లపల్లి సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## మహిళా సాధికారతపై టిడిపికి అంకితభావం

**ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్**



పుత్తూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త : మహిళా సాధికారతపై తెలుగుదేశం పార్టీకి అంకితభావం వుందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ అన్నారు. శనివారం నగరి నుంచి పుత్తూరు వరకూ ఆయన పల్లెవెలుగు ఆర్టీసి బస్సులో ప్రయాణించి ప్రభుత్వం అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం వల్ల మహిళలకు ఒనగూరుతున్న ప్రయోజనాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి ఏడాది పూర్తయిన సందర్భంగా ఆయన బస్సులో ప్రయాణం చేశారు. పలువురు మహిళలతో ఆయన ఈ పథకం కోసం ప్రశ్నించగా వారు ఉచిత బస్సు ప్రయాణం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం ద్వారా మహిళా సాధికారత సాధ్యమవుతుందని నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు బలంగా విశ్వసిస్తున్నారని తెలిపారు.

# సూళ్ళూరుపేట డివిజన్

## మాణిక్యంకు ప్రతిభ పురస్కారం



సూళ్లూరుపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త: విద్యుత్ శాఖలో పనిచేస్తున్న మాణిక్యంకు ఆగస్టు 15 సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో శనివారం ప్రతిభ పురస్కారాన్ని అందజేశారు. విద్యుత్ మీటర్ల రీడింగ్ ను తీసే మాణిక్యం ఒక్క రోజులోనే 2000 మీటర్లను తనిఖీ చేసి వాటి రీడింగ్లను నమోదు చేసి రికార్డు సృష్టించాడు. దీంతో విద్యుత్‌శాఖ అధికారులు అతని అభినందించి పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్, జేఏఈ మణెయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే

సూళ్లూరుపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త: మున్సిపాలిటీ పరిధిలోని నాగరాజు పురంలో 28 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న సిమెంట్ రోడ్ నిర్మాణాన్ని స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలను పాటించడంతో పాటు, క్యూరింగ్ చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ ఎస్.సి.ఎస్ చైర్మన్ ఏజి కిషోర్, శ్రీ చెంగాలమ్మ దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, మేడ సాయి నారాయణ, పచ్చ మాధవ నాయుడు, వెంకటేష్ యాదవ్, అలీభాయ్ తదితరులు పాల్గొన్నారు.

## మెగా అభిమానులచే రక్తదాన శిబిరం

సూళ్లూరుపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త: మెగాస్టార్ చిరంజీవి సేవ సంఘం ఆధ్వర్యంలోరెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి సేవా సంఘం చెందిన హరిబాబు, కోటి యాదవ్, దాసు, రామ్మూర్తి, రంజిత్, కిరణ్, సుజాత, బెజవాడ విజయమ్మ, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## బాపూజీ వీధిలో టిడిపి ఇంటింట ప్రచారం

సూళ్లూరుపేట, ఆగస్టు 15 ప్రభాతవార్త: సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని బాపూజీ వీధిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కూటమి ప్రభుత్వ రెండేళ్ల నమ్మకం.. అభివృద్ధి, సంక్షేమం ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ కూటమి పార్టీల నాయకులతో కలిసి శనివారం ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలలోనే అన్ని హామీలను అమలు చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూళ్లూరుపేట మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆకుతోట రమేష్, శ్రీ చెంగాళమ్మ దేవస్థానం అభివృద్ధి కమిటీ సభ్యులు తిరుమూరు సుధాకర్ రెడ్డి, ఎఫ్ ఎస్ సి ఎస్ చైర్మన్ ఎజీ కిషోర్, కొమరంజేరి శ్రీధర్, పి మాధవ నాయుడు, చిట్టేటి పెరుమాళ్, సెట్ రాజా, బండారు ఆంజనేయులు, అలీ భాయ్ తదితరులు పాల్గొన్నారు. తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి పథకం మహిళలకు వరం లాంటిది:ఎమ్మెల్యే



వెంకటగిరి, ఆగస్టు 15 ప్రభాతవార్త: స్త్రీ శక్తి పథకం మహిళలకు వరము లాం టిదని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. స్త్రీ శక్తి పథకం అమలై సంవత్సరం అయిన సందర్భంగా ఎమ్మెల్యే రామకృష్ణ ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళలను కలిసి పథకం తీరును అడిగి తెలుసుకున్నారు. స్త్రీ శక్తి పథకం తమకు ఎంతగానో అనుకూలంగా ఉందని మహిళలు ఎమ్మెల్యేకి తెలిపారు. స్త్రీ శక్తి పథకం ద్వారా తమ పనుల కోసం బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నామని మహిళలు ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ రామకృష్ణ, ఏం సి చైర్మన్ విశ్వనాథం, మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేశ్వరరావు, పట్టణ పార్టీ అధ్యక్షులు సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వం : నేదురుమల్లి



వెంకటగిరి, ఆగస్టు 15 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చులేదని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. వెంకటగిరి పట్టణంలోని నేదురుమల్లి నివాసం ఎన్‌జేఆర్‌భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. సీఎం చంద్రబాబుకు ఎన్నికల సమయంలో హామీ ఇవ్వడం మేనిఫెస్టోలో చేర్చడం గద్దెనెక్కాక మేనిఫెస్టోను మాయం చేయడం హామీలను విస్మరించడం అలవాటుగా మారిందని విమర్శించారు. చేనేత కార్మికులు భారతమ్మ మారయ్య అకౌంట్లో నూతన సేవలో నిధులు జమ అయ్యాయని అయితే వారు మరణించినారన్నారు. సుబ్బరాయుడు అనే చేనేత కార్మికుడికి నగదు జమైనట్లు జాబితాలో ఉన్న ఆ నిధులు ఆయన అకౌంట్లో కాకుండా వేరే ఆధార్ కార్డును నమోదు చేయించి ఆ నిధులను బుక్ చేసిన ఘనత స్థానిక టిడిపి నాయకులకే దక్కిందన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గ ప్రజలందరికీ నేదురుమల్లి 80 స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉజ్వల భవిష్యత్తును అందించి కేంద్ర మంత్రి ద్వారా ప్రశంస పత్రాన్ని పొందిన వెంకటగిరి చెందిన చేనేత కార్మికుడు రంగరాజును నేదురుమల్లి ఘనంగా సత్కరించారు. సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు కోడూరు కలపలత రెడ్డి, మండల కన్వీనర్లు శ్రీనివాసులు రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మాజీ కౌన్సిలర్లు పూజారి లక్ష్మి, కందాటి కళ్యాణి, ఆరిశంకరయ్య, నాయకులు నాగయ్య, సిపిఎల్ నరసింహారావు, సతీష్, రాజారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.





బాలాయపల్లి, ఆగస్టు 15 ప్రభాతవార్త: మండలంలోని తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్, గ్రామ సచివా లయాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ఎం. శ్రీనివాసులు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో డి.జె. వినీల్ కుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై డి. సురేష్ బాబు, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏ.ఈ. ఏడుకొండలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారులు లియోన్, లిఖితలు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. నేటి యువత సమర యోధులను ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీడీవో డి.జె. వినీల్ కుమార్ కోరారు. వెంగమాంబ పురం బీసీ హాస్టల్ వార్డెన్ పి శ్రీనివాసులు, ఎస్సీ బాలికల హాస్టల్ లో మేట్రిన్ చెంచు రత్నమ్మ, వరసిద్ధి వినాయక ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ వై. శంకరమ్మ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఉషారాణి గ్రామ సచివాలయాలలో ఇంకా పలుచోట్ల మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. స్వతంత్రం కోసం గాంధీజీ, నెహ్రూ, అల్లూరి సీతారామరాజు వంటి మహాత్ములు పోరాడారని ఎమ్మార్వో శ్రీనివాసులు అన్నారు. ఈ వేడుకల్లో, డిప్యూటీ తహసీల్దార్ శిరీష, ఏపీఎం కిరణ్, ఎంపిడిఓ డిజె వినీల్ కుమార్, రెవిన్యూ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవా పథకాన్ని అందుకున్న సహదేవయ్యా



వెంకటగిరి, ఆగస్టు 15 ప్రభాతవార్త: నవజీవన్ స్వచ్ఛంద సంస్థ ద్వారా విరివిగా సేవలందిం చినందుకు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల చేతుల మీదుగా కాల్వపల్లి సహదేవయ్య అవార్డు అందుకున్నారు. నవజీవన్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పేదల కోసం సహదేవ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారు. ఉత్తమ సేవలకు ఆయన అవార్డు అందుకున్నారు.

## కేసుల్లో రాజీనే రాజీమార్గం



వెంకటగిరి, ఆగస్టు 15 ప్రభాతవార్త : కేసుల్లో ఉన్నవారు రాజీనే రాజీమార్గంగా ఎంచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి ఎస్ విష్ణువర్మ తెలిపారు. మధ్యవర్తిత్వం దేశం కోసం అంటూ పట్టణ పోరా వీధుల్లో జూనియర్ జడ్జి విష్ణువర్మ ఆధ్వర్యంలో న్యాయవాదులు ర్యాలీ నిర్వహించారు. కేసుల్లో ఉన్నవారు కోర్టు చుట్టూ తిరిగి కాలాన్ని వృధా చేసుకోకుండా రాజీ పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు రాజేష్, రాంప్రసాద్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## భాష్యం బృహస్పతిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తిరుపతి విద్య, ఆగస్టు 15 ప్రభాతవార్త



నగరంలోని ఎయిర్ బైపాస్ రోడ్డులో న్యూబాలాజీ భాష్యం బృహస్పతి క్యాంపస్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జోనల్ ఇన్‌చార్జి శ్రీ లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆయిల్ డీజీఎం నేతృత్వంలోని బృందం కూడా పాల్గొని విద్యార్థులను అభినందించింది. స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, జాతీయ పండుగను ప్రజలతో కలిసి జరుపుకోవాలనే ఉద్దేశంతో పాఠశాల యాజమాన్యం తిరుపతి అన్నమయ్య కూడలి వద్ద ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించింది. ప్రజలకు చిన్నచిన్న ఆటలు, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. జాతీయ పండుగను పాఠశాల ప్రాంగణానికే పరిమితం చేయకుండా ప్రజల వద్దకు తీసుకెళ్లి వారితో కలిసి వేడుకలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో జోనల్ కోఆర్డినేటర్ బిందుమాధవి, ప్రధానోపాధ్యాయులు నేతాజీ, హెచ్‌ఎం మణిలాజలి, ఇండియన్ ఆయిల్ డీజీఎం బృందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎస్వీజేసీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తిరుపతి విద్య, ఆగస్టు 15 ప్రభాతవార్త



శ్రీ వేంకటేశ్వర జూనియర్ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ సి. ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ వికసిత భారత్ లక్ష్యాలను సాధించేందుకు విద్యార్థులు దేశంలోని వనరులను సద్వినియోగం చేసుకుని నిరంతరం కృషి చేయాలని సూచించారు. ప్రపంచంలోనే భారతదేశం అగ్రశక్తిగా ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా బైపీసీ మొదటి సంవత్సరం విద్యార్థి మూడే ఉమేష్ నాయక్ ప్రదర్శించిన భరతనాట్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అధ్యాపకులుపట్నం ప్రియవ, డా.సి.ఎల్.చెన్నారెడ్డి, పి.ప్రసాద్, హరికుమార్ ప్రసంగించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యస్వీయూలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



తిరుపతి విద్య, ఆగస్టు 15 ప్రభాతవార్త

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. యస్వీయూ తారకరామ స్టేడియంలో వీసీ ఆచార్య టాటా నరసింహారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ పటేల్, చంద్రశేఖర్ ఆజాద్, మోలానా ఆజాద్ తదితరుల కృషి చిరస్మరణీయమన్నారు. శాస్త్ర, సాంకేతిక, వైద్య, విద్యా రంగాల్లో భారత్ గణనీయమైన అభివృద్ధి సాధించిందని, నూతన పరిశోధనలు, ఆవిష్కరణలకు ప్రాధాన్యం పెరుగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశంతో కృత్రిమ మేధస్సు, క్వాంటం టెక్నాలజీ వంటి ఆధునిక రంగాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. అనుసంధాన్ నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ ద్వారా దేశం పరిశోధనా శక్తిగా ఎదుగుతోందని, యస్వీయూ కూడా వివిధ జాతీయ, అంతర్జాతీయ ర్యాంకింగుల్లో మెరుగైన స్థానాలు సాధిస్తోందని వీసీ తెలిపారు. రూసా 2.0 సహకారంతో పరిశోధనా పరికరాలు, కార్యశాలలు, సదస్సులు, అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వివరించారు. వేడుకల్లో యస్వీయూ ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో దేశభక్తి గేయాలాపన, వ్యాయామ విభాగం ఆధ్వర్యంలో నృత్య ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, ప్రిన్సిపాళ్లు, డీన్లు, డైరెక్టర్లు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధ్యతతో కూడిన స్వేచ్ఛా జీవనమే స్వాతంత్రం



తిరుపతి విద్య, ఆగస్టు 15 ప్రభాతవార్త

శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కళాశాల అధ్యక్షురాలు డా. సి. భువనేశ్వరి అధ్యక్షతన ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా జాతీయ పతా కాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఇటీవల తితిదే ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న కళాశాల ప్రిన్సిపాల్‌ను అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడు తూ ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్రం లభించిందన్నారు. యువత చైతన్యంతో శ్రమిస్తూ సత్యం, ధర్మం, శాంతి, న్యాయం వంటి విలువలను పాటించాలని సూచించారు. స్వేచ్ఛను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ బాధ్యతతో తమ కర్తవ్యాలను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. తితిదే సంస్థ అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థి నులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థి నులతో పాటు అధ్యాపకులు జయమ్మ, విజయ, శారద, శిరీష, రాజేంద్ర, జానకిరామిరెడ్డి, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. జాతీయగీతంఅనంతరంవిద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## 50 శాతం డిస్కౌంట్‌తో హాఫ్‌పే

### నేరుగా వినియోగదారులకే బ్రాండెడ్ ఉత్పత్తులు

తిరుపతి విద్య, ఆగస్టు 15 ప్రభాత వార్త




బ్రాండెడ్ ఉత్పత్తులను తక్కువ ధరలకు వినియోగదారులకు అందించాలనే లక్ష ్యంతో హాఫ్‌పే డాట్‌కామ్‌ను ప్రారంభించినట్లు సంస్థ డైరెక్టర్ తిరుమలరావు తెలిపారు. మధ్యవర్తుల వ్యవస్థ, అదనపు పంపిణీ ఖర్చులను తగ్గించి తయారీదారు నుంచి వినియోగదారుడికి నేరుగా ఉత్పత్తులను అందిస్తున్నామని చెప్పారు. తిరుమలరావు మాట్లాడుతూ హాఫ్‌పేలో జాబితా చేసిన ఉత్పత్తులపై ఎంఆర్‌పీపై 50 శాతం వరకు డిస్కౌంట్ అందిస్తున్నామని తెలిపారు. ఎలక్ట్రానిక్స్, వాచీలు, టెక్స్‌టైల్స్, ఇతర ప్రముఖ బ్రాండ్ల ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. బాటా వంటి బ్రాండ్ల గోదాముల నుంచి నేరుగా వినియోగదారులకు ఉత్పత్తులను అందిస్తున్నామని, మరిన్ని ప్రముఖ బ్రాండ్లను వేదికపైకి తీసుకువస్తామని చెప్పారు. హాఫ్ పేను ప్రజలకు పరిచయం చేసేందుకు తిరుపతి హైవేపై ఉన్న కోర్ట్‌యార్డ్ హోటల్‌లో ఆగస్టు 15, 16 తేదీల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తిరుపతిలో ప్రధాన కార్యాలయంతో ప్రారంభమైన హాఫ్‌పేను మరింత విస్తరించి స్థానికంగా, చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు తక్కువ ధరలకు నాణ్యమైన బ్రాండెడ్ ఉత్పత్తులను అందించడమే తమ లక్ష ్యమని తిరుమలరావు తెలిపారు.

## సమరయోధుల స్ఫూర్తితో ముందుకు సాగాలి



సత్యవేడు, ఆగస్టు 15 ప్రభాతవార్త:

స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో యువత ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందని సత్యవేడు కోర్టు జూని యర్ న్యాయమూర్తి వెంకట నాగరాజు పిలుపునిచ్చారు. శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల వేడుకలు కోర్టు ఆవరణలో జరిపారు. జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. తరువాత కోర్టు ఆవరణలో న్యాయమూర్తి మొక్క నాటారు. కార్యక్రమంలో న్యాయవాదులు మహేష్, రాజా చంద్రశేఖర్, వెంకటేశ్వరులు, మధు, మునిశేఖర్, వేలు, కోర్టు సిబ్బంది ప్రవీణ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే సత్యవేడు పట్టణంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ శివప్రసాద్, పోలీసు శాఖలో సీఐ మురళీ నాయుడు, ఎస్ఐ సాయినాథ్‌చౌదరి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ప్రతిమ, సత్యవేడు మేజర్ పంచాయతీ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకటేశ్వరులు తదితర శాఖల వారికార్యాలయాల్లోజాతీయజెండా ఆలపించి ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు.

## వాడవాడలా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



రామచంద్రాపురం, ఆగస్టు 15 ప్రభాతవార్త:

వాడవాడలా 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ మధుసూదన్ రావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ పులిరామ్ సింగ్‌తో కలసి ఎంపిపి ఏ.వి.బ్రహ్మానంద రెడ్డి, సింగిల్‌విండో కార్యాలయంలో సింగిల్ విండో చైర్మన్ జనార్ధన్ చౌదరితో కలసి సిఈఓ కన్నయ్య, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ భక్తవత్సలం, ఎంఈఓ కాఆర్యలయంలో ఎంఈఓలు మార్కొండేయ నాయుడు, జయవేలు, విద్యుత్‌శాఖ కార్యాలయంలో ఏఈ

## మాదిగ సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు

తిరుపతి విద్య, ఆగస్టు 15 ప్రభాతవార్త



బాబు జగన్ జీవన్‌రామ్ భవన్‌లో తిరుపతి జిల్లా మాదిగ సంఘాల ఐక్యవేదిక కమిటీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు పునాబాకం వాలముని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సమైక్యత, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షి ంచుకుంటూ అణగారిన వర్గాల అభ్యున్నతికి ఐక్యంగా పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో మాదిగల ఐక్యవేదిక కమిటీ అధ్యక్షుడు పునాబాకం సుబ్బయ్య, కార్యదర్శి గంగాధరం, మాదిగ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కారుమంచి మునిరాం, విజయకుమార్, మాదిగ దళ పోరాట సమితి సభ్యులు చెగ్రాయులు, బోస్సన్న, శంకరన్న, నరేష్, మధు, ఆడమ్ ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యా సేవలకు పద్మావతమ్మకు గుర్తింపు

తిరుపతి విద్య, ఆగస్టు 15 ప్రభాతవార్త



శ్రీ పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.పద్మావతమ్మకు విద్యా రంగంలో అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ తిరుమల తిరుపతి దేవస్థానాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం-2026 సందర్భంగా ఘన సత్కారం లభించింది. కళాశాల విద్యా అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం, సంస్థ అభ్యున్నతికి ఆమె చేస్తున్న కృషిని గుర్తించిన టీటీడీ అధికారులు 5 గ్రాముల వెండి డాలర్‌తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యా అవకాశాలు కల్పించడంతో పాటు కళాశాల అభివృద్ధికి ఆమె చూపుతున్న ప్రత్యేక శ్రద్ధను అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా పద్మావతమ్మ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి గౌరవించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ గౌరవం తన నిబద్ధతకు లభించిన గుర్తింపుగా భావిస్తున్నట్లు తెలిపారు. కళాశాల సిబ్బంది, విద్యార్థులు పద్మావతమ్మను అభినందిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## స్వాతంత్ర్య వేడుకల్లో విశ్వం విద్యార్థుల ప్రతిభ



తిరుపతి విద్య, ఆగస్టు 15 ప్రభాతవార్త

తిరుపతి పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో విశ్వం విద్యా సంస్థల విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. నృత్య ప్రదర్శనలో విద్యార్థులు దేశభక్తి, సాంస్కృతిక విలువలు, సృజనాత్మకతను ప్రతిబింబించేలా ఆకట్టుకునే ప్రదర్శన ఇచ్చారు. విద్యార్థుల ప్రతిభకు గుర్తింపుగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, తుడా చైర్మన్ దివాకర్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కె.వి.ఎన్. కుమార్ చేతుల మీదుగా విశ్వం విద్యా సంస్థల డైరెక్టర్లు ఎన్. విశ్వ చందన్ రెడ్డి, ఎన్. విశ్వ శ్రీతో పాటు విద్యార్థులు అవార్డును అందుకున్నారు. డైరెక్టర్ ఎన్. విశ్వ చందన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మకత, నాయకత్వం, దేశభక్తిలోనూ రాణించేలా సంస్థ ప్రోత్సహిస్తోందన్నారు. స్వాతంత్ర్య వేడుకల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచి అవార్డు అందుకోవడం సంస్థకు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు గర్వకారణమని పేర్కొన్నారు. తమ విద్యార్థులకు ప్రతిభను ప్రదర్శించే అవకాశం కల్పించిన జిల్లా యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు.

## భాష్యం పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తిరుపతి విద్య, ఆగస్టు 15 ప్రభాతవార్త




ధనలక్ష్మి ్మ నగర్‌లోని భాష్యం పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భాష్యం విద్యాసంస్థల చైర్మన్, రాజ్యసభ సభ్యుడు భాష్యం రామకృష్ణ ఆదేశాల మేరకు, తిరుపతి జోనల్ ఇన్‌చార్జి లక్ష ్మణ్ మార్గదర్శ కత్వంలో కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం విద్యార్థులకు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల గురించి వివరించారు. తదుపరి విశాల్ మార్ట్ ఆవరణలో విద్యార్థులు దేశభక్తి గీతాలకు చేసిన నృత్య ప్రదర్శనలు, కోలాటం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అటుగా వెళుతున్న బాటసారులతో పాటు మార్ట్‌కు వచ్చిన ప్రజలకు ఆటల పోటీలు నిర్వ హించి విజేతలకు మొక్కలను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ శ్రీనివాసులు, ఆంజనేయులు, హెచ్‌ఎం దివ్య, పాఠశాల సిబ్బంది, విశాల్ మార్ట్ మేనేజర్ రుక్మాంగద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తన పుట్టినరోజు త్రివర్ణ పతాక ఆవిష్కరణ

రేణిగుంట, ఆగస్టు 15 ప్రభాతవార్త



మండలంలోని జి పాలెం పంచాయితీ పద్మానగర్‌కు చెందిన పట్నం వనజమ్మ (80) రెయిన్బో విద్యాసంస్థల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో శనివారం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. స్వాతంత్ర్య దినోత్సవ నాడు జన్మించిన వారి కోసం రెయిన్బో విద్యా సంస్థల అధినేత అత్తా ఉల్లాఖాన్ ప్రయత్నాలు ఫలించాయి. రేణిగుంట మండలం పద్మానగర్‌లో 80 సంవత్సరాల వృద్ధురాలు పట్నం వనజమ్మ ఉన్నట్టు ఆయన గుర్తించి ఆమెను తమ విద్యాసంస్థలకు ఆహ్వానించి ఆమె చేతుల మీదుగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయించారు. ఈ సందర్భంగా ఆమెను శాలువా కప్పి మెమెంటోతో ఘనంగా సత్కరించారు. తన తల్లికి అపూర్వ గౌరవం లభించినందుకు ఆమె కుమార్తె పట్నం శ్రీనివాసన్ శిరీష ఆనందం వ్యక్తపరిచారు.

## వాడవాడలా జాతీయ జెండా రెపరెపలు



విజయపురం, ఆగస్టు 15 ప్రభాతవార్త:

విజయపురం మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లోను, పాఠశాలల్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గాంధీ చిత్రపటాన్ని ఉంచి హారతులు ఇచ్చి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ లక్ష్మీపతిరాజు, తహసీల్దార్ మునిశైలజ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ వెంకటసుబ్బయ్య, సింగిల్‌విండో కార్యాలయంలో పీఏసీఎస్ అధ్యక్షుడు బాబుయాదవ్ జాతీయ జెండాను ఎగురవేసి విద్యార్థులకు చాక్లెట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఎంపీడీవో కృష్ణయ్య, డిప్యూటీ ప్రసన్నకుమార్, డిప్యూటీ తహసీల్దార్ అష్రఫ్ అలీ, ఆర్‌ఎస్‌డీటీ అశోక్, మండల సర్వేయర్ శేఖర్, హౌసింగ్ ఏఈ ఏళుమలై, టీడీపీ మండల అధ్యక్షుడు రమేష్‌రాజు, చుక్కా ధనంజయ యాదవ్, సమర సింహారెడ్డి, పలువురు అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇంద్రానగర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తిరుపతి విద్య, ఆగస్టు 15 ప్రభాతవార్త



తిరుపతి ఇంద్రానగర్‌లో ఎన్‌ఎస్‌యూఐ తిరుపతి జిల్లా అధ్యక్షుడు శివబాలాజీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. శివబాలాజీ మాట్లాడుతూ ఎందరో మహనీయుల ప్రాణత్యాగాల ఫలితంగానే నేడు దేశ ప్రజలు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నారని అన్నారు. మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు వంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్తు విద్యార్థులు, యువత చేతుల్లోనే ఉందని, స్వాతంత్ర్య ఫలాలను కాపాడుకుంటూ దేశాన్ని ప్రగతి పథంలో నడిపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షి స్తూ సమాజ సేవలో విద్యార్థులు ముందుండాలని ఆకాంక్షి ంచారు. కార్యక్రమంలో ఎన్‌ఎస్‌యూఐ

## డా. అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్‌స్టిట్యూట్‌లో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

తిరుపతి విద్య ఆగష్టు 15 ప్రభాత వార్త



డా. అంబేద్కర్ గ్లోబల్ లా ఇన్‌స్టిట్యూట్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. సంస్థ చైర్మన్ డా. ఆర్. తిప్పారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలు నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ప్రిన్సిపాల్ డా. బిజయ కుమార్ బెహెరా మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను యువత ఎప్పటికీ మరువకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల బోధనా, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. దేశ సమైక్యత, అభివృద్ధి, రాజ్యాంగ విలువల పరిరక్షణకు కృషి చేయాలనే సంకల్పంతో వేడుకలు ముగిశాయి.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### విద్యార్థులకు నోటుబుక్స్, స్టేషనరీ పంపిణీ

తిరుపతి విద్య, ఆగష్టు 15 ప్రభాతవార్త




గాంధీ రోడ్డులోని కస్తూరిబా గాంధీ కేంద్ర ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ పి.సి. రాయులు అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి టీటీడీ బోర్డు సభ్యుడు బి. భానుప్రకాశ్ రెడ్డి, తిరుపతి జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి, ప్రముఖ న్యాయవాది అజయ్‌కుమార్, ట్రస్ట్ డైరెక్టర్ రుద్రరాజు శ్రీదేవి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బైరాగిపట్టెడలోని డాక్టర్ డి. రామానాయుడు నగరపాలక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రూ.30 వేల విలువైన నోటుబుక్స్, స్టేషనరీని అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. డాక్టర్ పి.సి. రాయులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ట్రస్ట్ ద్వారా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ పేద విద్యార్థులకు నోటుబుక్స్, స్టేషనరీ అందించడం అభినందనీయమన్నారు. ట్రస్ట్‌కు సేవలందించిన పలవల రామచంద్రారెడ్డి, వై.ఎస్. బాబు, బండి మధుసూదన్ రెడ్డి, రుద్రరాజు శ్రీదేవి, ఉదయగిరి కృష్ణమూర్తి, రుద్రరాజు అనురాధ తదితరులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సిబ్బంది, స్థానిక నాయకులు, సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి చెందిన భారత్‌కు కృషి చేయాలి

### ఎస్వీ వెటర్నరీ వర్సిటీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తిరుపతి విద్య ఆగష్టు 15 ప్రభాత వార్త



శ్రీ వెంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి చెందిన భారత్ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. స్వదేశీ సాంకేతికత, కృత్రిమ మేధస్సు, సౌరశక్తి, గ్రీన్ హైడ్రోజన్, ఆత్మనిర్భర్ రక్షణ రంగాలకు దేశం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందేశాన్ని ప్రస్తావిస్తూ ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో యుద్ధాలు, అస్థిర పరిస్థితులు కొనసాగుతున్నప్పటికీ భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ దేశ ఆర్థికాభివృద్ధి, జాతీయ భద్రతకు బలమైన పునాదులు వేస్తోందని తెలిపారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, సర్దార్ వల్లభభాయ్ పటేల్, రాణి లక్ష్మీ ్మబాయి తదితరులు చేసిన త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. విద్యార్థులు నిజాయితీ, సేవా భావంతో దేశభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఎల్‌నినో ప్రభావాన్ని సమర్థవంతంగా ఎదుర్కొంటూ పశుసంపద ఉత్పత్తిని స్థిరంగా కొనసాగించేందుకు రైతులకు అవసరమైన సమాచారాన్ని అందించాలని అధ్యాపకులను ఉపకులపతి కోరారు. ఈ అంశంపై పశుసంవర్ధక శాఖ అధికారులు, విశ్వవిద్యాలయ సిబ్బంది పాల్గొనేలా వెబినార్ నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు.

## యువతే భారతదేశానికి వెన్నెముక.. వారి భవిష్యత్తే దేశ ప్రగతి

### ఉద్యోగాలు అడిగే స్థాయి నుంచి ఇచ్చే స్థాయికి ఎదగాలి: తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి

తిరుపతి విద్య ఆగష్టు 15 ప్రభాత వార్త




ఎం.ఆర్.పల్లి నారాయణ ఒలింపియాడ్ స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా తుడా చైర్మన్, టీటీడీ ఎక్స్ అఫిషియో సభ్యుడు, టీడీపీ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా. డాలర్స్ దివాకర్ రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటి నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని, భవిష్యత్తులో ఉద్యోగాల కోసం ఎదురుచూసే స్థాయి నుంచి పది మందికి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. విద్యార్థుల జీవితంలో ఇంటర్, డిగ్రీ, బీటెక్ చదువులు ఎంతో కీలకమని, ఈ కాలంలో కష్టపడి చదివితే భవిష్యత్తు ఎంతో ఉజ్వలంగా ఉంటుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రుల కంటే ఎక్కువ సమయం కేటాయించే ఉపాధ్యాయులను దైవసమానులుగా గౌరవిం చాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే చిన్న వీడియోలకు అలవాటు పడటం వల్ల ఏకాగ్రత, జ్ఞాపకశక్తిపై ప్రభావం పడే అవకాశం ఉందని, స్మార్ట్‌ఫోన్ వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని ఆన్‌లైన్‌లో జాగ్రత్తగా కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి విద్యా సంస్థల డీజీఎం కొండలరావు, ఏజీఎం డాక్టర్ శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ మధు చంద్రుడు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ స్వాతి రెడ్డి, డీన్ మురళి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తిరుపతి విద్య, ఆగస్టు 15 ప్రభాతవార్త



స్థానిక జి.ఎస్. మాడవీధిలోని శ్రీచైతన్య పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఏజీఎం సురేష్, ప్రిన్సిపాల్ సురేష్‌తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏజీఎం సురేష్ మాట్లాడుతూ భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని అన్నారు. వివిధ భాషలు, సంస్కృతులు, సంప్రదాయాలతో కూడిన భారతదేశంలో ఐక్యతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలపై నృత్యాలు, పిరమిడ్ ఆకృతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రీ ప్రైమరీ, ప్రైమరీ విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ నాయకుల వేషధారణలో పాల్గొని అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలను పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్ నరేంద్ర, సి బ్యాచ్ ఇన్‌చార్జి దీపిక, కోఆర్డినేటర్ బాలాజీ, ప్రైమరీ ఇన్‌చార్జి అర్చన, ప్రీ ప్రైమరీ ఇన్‌చార్జి నందన, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థుల దేశభక్తి నినాదాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.

## దేశభక్తిని చాటుకున్న చిన్నారులు....

రేణిగుంట, ఆగస్టు 15 ప్రభాతవార్త



స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని శనివారం రేణిగుంట పట్టణానికి చెందిన పలువురు చిన్నారులు దేశభక్తులు, దేశానికి సేవలు చేసే వ్యక్తుల వేషాలలో తమ దేశభక్తిని చాటుకుని పలువురిని ఆశ్చర్య చికితులను చేశారు. దేశభక్తి అంటే ఇలా ఉండాలి అంటూ ఆ చిన్నారులు అందరి మన్ననలు పొందారు. భారతమాతకు జేజేలు బంగారు భూమికి జేజేలు అంటూ ఆ పిల్లలు దేశభక్తి గీతాలు పాడి అందరిని అబ్బురపరిచారు. చిన్నారులను చూసిన ప్రతి ఒక్కరు భవిష్యత్తు చిన్నారులది అంటూ దీవించారు.

# శ్రీకాళహస్తి డివిజన్

## క్రాఫ్ట్ ఉడ్ బ్యాంక్ వర్చువల్‌గా ప్రారంభించిన డిసిఎం



ఏర్పేడు,ఆగస్టు 15 ప్రభాతవార్త: ఏర్పేడు మండల కేంద్రానికి సమీపం లోని మాధవ మాలలో 'క్రాఫ్ట్ ఉడ్ బ్యాంక్‌ను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వర్చువల్ విధానంలో మంగళగిరి నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమాలకు ఇక్కడ ముఖ్యఅతిథిగా స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి హాజరయ్యారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో కొయ్యబొమ్మల తయారి హస్తకళల కళాకారులు అధిక సంఖ్యలో ఉన్నారు. ఇక్కడి కళాకారుల కళాఖండాలతో దేశ వ్యాప్తంగా గుర్తింపు వచ్చింది,ఈ కళ ప్రాధాన్యతను గుర్తించిన పవన్‌కళ్యాణ్ కళాకారులను ఆదుకొనుటకు మార్కెటింగ్ సదుపాయం కల్పించుటకు కళాకారులకు అండగా ఉండటానికి నిర్ణయించారు. ఈ మేరకు నైపుణ్యాల అభివృద్ధి సంస్థతో చర్చించి ఇక్కడ ఉడ్ బ్యాంక్‌ను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ మాధవ మాల గ్రామంలో ఎంత నైపుణ్యంతో తయారుచేసే సంప్రదాయ చెక్క బొమ్మలకు కళాకృతులకు దేశవ్యాప్తంగా మ ంచి గుర్తింపు ఉందన్నారు. ఈ సందర్భంగా పైలాన్‌ను స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఆయన తో పాటు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి ఛైర్మెన్ రంగినేని చెంచయ్యానాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజునాయుడు,మాజీ అధ్యక్షుడు పొన్నా రావు, తొట్టంబేడు మార్కెటింగ్ కమిటి మాజీ అధ్యక్షుడు జయచంద్రనాయుడు, హస్తకళల అభివృద్ధి బోర్డు డైరెక్టర్ గుమ్మడి దశరధాచ్చారి,జాయింట్‌కలెక్టర్ గోవర్ధన్‌రావు, జిల్లా అటవీశాఖాధికారి సాయిబాబు, చీఫ్ కన్సర్వేటర్ శ్రీనివాసరెడ్డి, సబ్‌డివిజినల్ ఆఫీసర్ శ్రీకాంత్‌వారిసిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్తమ వైద్యుడిగా...డాక్టర్ జయ గోపాల్‌కు అవార్డు



తొట్టంబేడు, ఆగస్టు 15 ప్రభాతవార్త: పుట్టింది కెవిబిపురంలోని మారుమూల అడవుల్లో గ్రామం. చదివింది సర్కార్‌బడి, పదవ తరగతి ఓ ప్రైవేటు పాఠశాల. పట్టుదల క్రమశిక్షణ ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలను అందుకోవచ్చునని నిరూపించారు డాక్టర్ సి.జయగోపాల్, కుప్పం యూనివర్శిటిలో డాక్టర్‌పట్టా పుచ్చుకున్న ఆయన మాస్టర్ డిగ్రీ కర్నాటకలోని సిద్దార్థ కళాశాలలో పుచ్చుకున్నారు. ఇలా విద్యను అభ్యసించిన ఆయనకు ప్రభుత్వ డాక్టర్‌గా కొలువు అందుకున్నారు.ఆయన సేవా నిరతితో సేవా పతకాన్ని అందుకున్నారు. శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ జయ గోపాల్‌కు 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ వైద్యుడిగా అవార్డు లభించింది. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, తోటి వైద్యులు, సిబ్బంది, పట్టణ ప్రజలు డాక్టర్ జయ గోపాల్‌ను అభినందించారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు అందుబాటులో ఉండే విధంగా వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ జయ గోపాల్‌కు ఈ అవార్డు దక్కడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## వికసిత్ భారత్ లక్ష్యంగా విద్యాప్రణాళికలు

**-ఐసర్ డైరెక్టర్ శాంతాన భట్టాచార్య**



శ్రీకాళహస్తి, ఆగస్టు 15 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి సమీపంలోని ఐసర్ ప్రాంగణంలో శనివారం 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపు కున్నారు. డైరెక్టర్ శాంతాన భట్టాచార్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్రానికి సంబంధించి వివిధ అంశాలపై చర్చించుకుంటూ 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా నిబద్ధతతో ఐసర్ ముందుకెళ్తుందని వివరించారు. సౌర ప్రత్యామ్నాయ ఇంధన సామర్థ్యాన్ని గణనీయంగా పెంచే లక్ష్యాలను సాధించడంలో సౌర ప్రత్యామ్నాయ హరిత ఇంధన విస్తృత విస్తరణతో పాటు స్వదేశీ శాస్త్రీయ నూతనత్వాలు దేశీయ తయారీలో అత్యంత ప్రభావవంతమైన పురోగతికి శాస్త్రసాంకేతిక రంగం పోషిస్తున్న కీలక పాత్రను విద్యార్థులకు వివరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ రిజిస్ట్రార్ లెఫ్టినెంట్ కమాండర్(రిటైర్డ్) కుమార్, హిమాంషు శేఖర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## ఆహ్లాదకర వాతావరణం అందించడానికి కృషి

**- రూ.52 లక్షల వ్యయంతో నిర్మించిన పార్కును ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్**



చిత్తూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త: రాష్ట్రంలో అధికారంలో వున్న కూటమి ప్రభుత్వం ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం అందించ డానికి కృషి చేస్తోందని రాష్ట్ర వైద్య విద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. చిత్తూరు కలెక్టరేట్‌కు ఆవరణలో రూ.52 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కును శనివారం రాష్ట్ర వైద్య విద్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కలెక్టర్ సుమిత్‌కుమార్, ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌నాయుడులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ నాయుడులు మాట్లాడుతూ చిత్తూరు నగర పరిధిలో ఆహ్లాదరక వాతావరణం ఏర్పాటు అయ్యేలా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, మున్సిపల్ కమీషనర్ నరసింహప్రసాద్, మాజీ మేయర్ అముద, మాజీ ఎమ్మెల్సీ బిఎన్ రాజసింహులు, జిల్లా బిజెపి అధ్యక్షులు జగదీశ్వర్‌నాయుడు, సీనియర్ బిజెపి నాయకులు చిట్టిబాబు కొల్లా, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజులు తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్రం

**ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్**



పుత్తూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త : ప్రస్తుతం భారత దేశ సమాజంలో ప్రజలు స్వేచ్ఛగా, ప్రశాంతంగా జీవించ దానికి ఎందరో మహను భావులు తమ జీవితాలను త్యాగం చేసి సాధించిన స్వాతంత్ర్యమేనని ఎమ్మెల్యే గాలి భానుప్రకాశ్ తెలిపారు. నగరి రూరల్ మండలం సత్రవాడ జడ్పీ స్కూలులో శనివారం జరిగిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేతాజీ సుభాష్‌చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు తదితర స్వాతంత్ర సమరయోధులు చేసిన అలుపెరుగని పోరాటం చిరస్మరణీయమని పేర్కొన్నారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**శేషసాయి హైస్కూలులో:**



స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక శేషసాయి హైస్కూలులో విద్యార్థులు 550 అడుగుల పొడవైన జాతీయ పతాకంతో చరిత్ర సృష్టించారు. పాఠశాల ఇన్‌ఛార్జ్ కరస్పాండెంట్ ఇంద్రజిత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాఠశాల డైరక్టర్లు డాక్టర్ రమేష్, డి.జయప్రకాశ్ (చిట్టి), సుబ్బయ్య, మనోజ్, శారద నరసింహన్, ఎ.భాను, ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్‌బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అన్నాగౌరీ మెడికల్ కాలేజీలో 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కాలేజీ డైరక్టర్ సుధాకర్‌రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ అన్నాగౌరి ఆస్పత్రి స్థాపించి మూడేళ్లలో సంస్థ అభివృద్ధికి సహకరిస్తున్న వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో యాజమాన్య ప్రతినిధులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దళితవాడ సమస్య పరిష్కరించాలి: మాజీ మంత్రి రోజా

పుత్తూరు, ఆగస్టు 15 ప్రభాతవార్త : అడవికొత్తూరు దళితవాడలో స్థానికులు ఎదుర్కొంటున్న ముంపు సమస్యను వెంటనే పరిష్కరించాలని, సమస్యను పట్టించుకోని ఎఇ హరిని సస్పెండ్ చేయాలని పర్యాటక శాఖ మాజీ మంత్రి ఆర్.కె.రోజా డిమాండ్ చేశారు. శనివారం ఆమె దళితవాడను సందర్శించి దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఆమె మాట్లాడుతూ వర్షాలు పడినపుడు పక్కనే వున్న కొండపై నుంచి వరద నీరు దళితుల ఇళ్లపైకి వస్తోందని తెలిపారు. ఈ సమస్య పరిష్కారం కోసం ఎంపిపి ఒక డ్రైయిన్, సిసి రోడ్డు, స్థానిక పాఠశాల ముందు కల్వర్టు నిర్మాణాలకు మండల అభివృద్ధి నిధులు మంజూరు చేశారని తెలిపారు. వర్క్ ఆర్డర్ వచ్చినా కూడా ఎఇ పనులు ప్రారంభించలేదని ఆరోపించారు. గ్రామస్తులంతా స్పందనలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, ఆయన సంబంధిత ఎఇని వారం రోజుల్లో పనులు పూర్తి చేయాలని ఆదేశించినా ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదని తెలిపారు. స్థానిక సర్పంచ్ పనులు చేయడానికి ప్రయత్నించగా అడ్డుకుంటున్నారని తెలిపారు.

## ఆదర్శ నియోజకవర్గంమే లక్ష్యం: ఎంఎల్ఏ బొజ్జల



శ్రీకాళహస్తి,ఆగస్టు 15 ప్రభాతవార్త: రాష్ట్రంలోనే శ్రీకాళహస్తిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దటమే లక్ష్యంగా తాను పని చేస్తున్నానని అందుకు అధికారులు, సహచరులు,పార్టీ శ్రేణుల సహకారం ఎంతో అవసరమని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం ఆర్‌డిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వాతంత్రదినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆర్‌డిఓ భాను ప్రకాష్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించి వందన స్వీకారం చేసారు. తరువాత ఇక్కడ ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ రెండేళ్ళ కూటమి పాలనలో శ్రీకాళహస్తి నియోజక వర్గ ప్రగతికి,ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చానన్నారు. పేదరిక నిర్మూలనతో పాటు, వైద్యం, మంచినీరు, మురుగునీటి మళ్ళింపు, రహదారుల నిర్మాణం వంటి మౌళిక సదుపాయాల కల్పనలో ఎన్నో అభివృద్ధి పనులను పూర్తి చేశానని అందుకు అధికారుల సహకారం వర్ణనాతీతంగా ఉందన్నారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రగతి సాధించిన వారికి మెమొంటోలను ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి అందించారు.ఈ కార్యక్రమాల్లో ఎంఎల్ఏతో పాటు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ కొట్టె సాయిప్రసాద్, మార్కెటింగ్ కమిటి ఛైర్మెన్ రంగినేని చెంచయ్యానాయుడు ఎస్‌టి సంక్షేమశాఖ డైరెక్టర్ సుబ్బయ్య, సింగిల్‌విండో అధ్యక్షుడు బత్తిరెడ్డి,శ్రీకాళహస్తి తహశీల్దార్ టివి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

**కార్యాలయం లో...**



శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఎన టిఆర్ భవనం వద్ద ఏర్పాటు చేసిన 80వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను శాసన సభ్యుడు సుధీర్‌రెడ్డి ఆవిష్కరిం చారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు జి.విజయకుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో కాసరం రమేష్, కంఠారమేష్, వాకచర్ల గుర్రప్ప శెట్టి, పేట బాలాజి, మిన్నల్‌రవి, ఎంఎస్‌రెడ్డి,అనిత, సుమతి, జిలాని, మధు, షాకిర్ అలి, గోపినాద్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వెన్నల జెండా



శ్రీకాళహస్తి/శ్రీకాళహస్తిరూరల్/ ఏర్పేడు, ఆగస్టు 15 ప్రభాతవార్త : పట్టణంలోని ముత్యాలమ్మగుడివీధి నందు గల ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థలో కరస్పాండెంట్ చెవిరెడ్డి మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ సాహితీరెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో సత్యవతి, పద్మజ, దీప్తి, శ్రీలత, అకౌంటెంట్ ఫాతిమా పర్వీన్, కళాశాల యాజమాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

**పురపాలక సంఘ కార్యాలయంలో..**



శ్రీకాళహస్తి పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ కె.వి.క్రిష్టారెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్యం కోసం ఎంతో మంది ప్రాణాలను త్యాగం చేశారని, అలాంటి మహోన్నతమైన వ్యక్తులను స్మరించుకోవడం గర్వకారణమన్నారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బి. బాలచంద్రయ్య, వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన వారికి ప్రశంసా పత్రాన్ని అందించారు. కార్యక్రమాల్లో డిఇఎం. రవి ప్రకాష్, ఎఇ తేజశ్విని, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బి.బాలచంద్రయ్య, డి.సోమశేఖర్, సీనియర్ అసిస్టెంట్ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**స్విమ్స్ కళాశాలలో...**

స్విమ్స్ కళాశాల నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కరస్పాండెంట్ మిద్దెల హరి ఆధ్వర్యంలో పతాకావిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జి.గీతాదేవి, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఏర్పేడులో...**



మండలంలోని ఎంపిడిఓ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు పేరం నాగరాజ నాయుడు, మాజీ జెడ్పిటిసి పేరం ధనంజయులు నాయుడు, నైనారు పున్నారావు, ఎంపిపి ఆదిలక్ష్మి, గాలి క్రిష్ణవేణి, మహేష్‌రెడ్డి, తహశీల్దార్ రాజశేఖర్, ఎంపిడిఓ సౌభాగ్యమ్మ, ఏపిఎం ఆదినారాయణ, రామిశెట్టి కిరణ్ రాయల్, వై. మనోహర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఎంపేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సింగిల్ విండో మాజీ అధ్యక్షులు తాటిపర్తి. రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

## ఉత్తమ సేవలను ప్రశంసాపత్రం



శ్రీకాళహస్తి, ఆగస్టు 15 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పురపాలక సంఘంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉత్తమ సేవలను అందించిన ఉద్యోగులను మున్సిపల్ కమిషనర్ కె.వి. క్రిష్టారెడ్డి ఆధ్వర్యంలో ప్రశంస పత్రాలను అందించారు. ఆ మేరకు వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలను అందించిన 2025-26 ఇంటి పన్నులు అధిక శాతం వసూలు చేయుటలో కృషి చేసిన రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బి. బాల చంద్రయ్య, బిల్ కలెక్టర్లు జి. శరత్‌కుమార్, మల్లికార్జున్, వర్క్ ఇన్స్‌పెక్టర్ మునిశేఖర్, మోహన్ కృష్ణ, ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు రిపోర్టులు అందించుటలో కృషిచేసిన కంప్యూటర్ ఆపరేటర్ల విభాగంలో ఎస్. మీర్జాన్ బాషా, షాజహాన్‌ను దుశ్శాలువాతో సత్కరించి ప్రశంసాపత్రాన్ని అందించారు.

## మసీదుల్లో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు



తొట్టంబేడు,ఆగస్టు 15 ప్రభాతవార్త : శ్రీకాళహస్తిలోని 15 మసీదుల్లోనూ, తొట్టంబేడు మండలంలోని పలు మదరాసాల్లో శనివారం అంగరంగ వైభవంగా 80వ స్వాతంత్రదినోత్సవ వేడుకలను నిర్వహించారు. శ్రీకాళహస్తిలోని జామియా మస్‌జిద్, తొట్టంబేడు మండలంలోని కన్నలిలో వెలసిన మహాదుల్ ఉలమ్ (పలమనేరు) వద్ద ముఫ్తి నయిం సాహెబ్ అతిథిగా హాజరై సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో జామియా మస్‌జిద్ వద్ద ముతవల్లి అక్రం సాహెబ్, అంజద్ సాహెబ్, ఖలీలుల్లా హుసేని, తాజుద్దీన్, మహ్మమూద్, మీర్జాం సాహెబ్, షాకీర్ అలి, ఖాజీ సాహెబ్ మున్నాభాయ్,గోరా, సలీం,హాఫీజే ఖర్ ఆన్ రేహాన్, మహమ్మద్ అలి,అషరఫ్,సుహేల్ తదితరులు పాల్గొన్నారు. కాగా తొట్టంబేడు మదరసాలో ముఫ్తినయిం సాహెబ్ సారధ్యంలో జరుపుకున్నారు. పట్టణంలోని మదీనా మస్‌జిద్‌లో జెండాను హాఫీజే ఖర్ ఆన్ మహమ్మద్ అలి జాతీయ జెండాను ఎగురవేసి వందన స్వీకారం చేసారు.ఆయనతో పాటు బషీర్, రసూల్, జహీర్, నూరుల్లా, అస్ఘర్, మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

## యువనాయకుని సేవలు పార్టీకి ఎంతో అవసరం



శ్రీకాళహస్తి,ఆగస్టు 15 ప్రభాతవార్త: రాబోవు రోజుల్లో వైకాపా పార్టీ మనుగడకు భవిష్యత్తుకు యువత సేవలు ఎంతో అవసరం అని మాజీ మార్కెటింగ్ కమిటి ఛైర్మెన్ వయ్యాల కృష్ణారెడ్డి పిలుపు నిచ్చారు.శనివారం వైకాపా యువనేత చందు శ్రీరామ్‌నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన జన్మదిన సంబరాల్లో పార్టీ ప్రముఖులు హాజరయ్యారు. ఈకార్యక్రమాల్లో మండల పార్టీ ఉపాధ్యక్షుడు మావిళ్ళపల్లి వెంకటేష్ నాయుడు, రాజారెడ్డి, పసల కృష్ణయ్య, వాసుదేవరెడ్డి, వెంకట సుబ్బయ్య, గురవయ్య, యాకూబ్‌లు పాల్గొన్నారు.

## అభయాంజనేయ స్వామి విగ్రహావిష్కరణ



శ్రీకాళహస్తి ఆగస్టు 15 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి పట్టణంలోని బహుదూర్ పేట, ఉప్పు వీధిలో వెలసిన సంజీవరాయ స్వామి దేవస్థాన ప్రాంగణంలో అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం శనివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహా గణపతి పూజతో ప్రారంభమైంది. కార్యక్రమానంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది. అశేష భక్త జనాలు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు తీసుకున్నారు

## ఎంపీడీవో సురేంద్రనాథ్‌కు ఉత్తమ సేవా పురస్కారం



తొట్టంబేడు ఆగస్టు 15 ప్రభాతవార్త: తిరుపతి జిల్లా కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా వివిధ శాఖల్లో విశిష్ట సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ఉత్తమ సేవా పురస్కారాలను కలెక్టర్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. ఇందులో భాగంగా తొట్టంబేడు మండల ఎంపీడీవో సురేంద్రనాథ్ విశిష్ట సేవకు గాను ఉత్తమ పురస్కారం అందుకున్నారు. పంచాయతీరాజ్ శాఖలో ఆయన అందిస్తున్న సేవలను, మండల అభివృద్ధిలో చూపిస్తున్న చొరవను గుర్తించి జిల్లా యంత్రాంగం ఈ పురస్కారానికి ఎంపిక చేసింది. కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న సురేంద్రనాథ్ ను జిల్లా ఎస్పీ, ఇతర జిల్లా ఉన్నతాధికారులు అభినందించారు.

## రెప రెపలాడిన జాతీయ జెండా



శ్రీకాళహస్తి, ఆగస్టు 15 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి కోర్టు ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. 12వ అదనపు జిల్లా జడ్జి లాలస పెదగాడి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అనంతరం జాతీయ గీతం ఆలపించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో....**

తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తలపా దామోదరరెడ్డి మాట్లాడు తూ స్వాతంత్రం వచ్చి 80 ఏళ్లు పూర్తయ్యాయని, దేశాభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని తెలిపారు.కార్యక్రమంలో కిరణ్, కరీముల్లా, హరిబాబు, ఆంటోనీ, భాస్కర్, బాబు, చందు తదితరులు పాల్గొన్నారు.

**18వ వార్డులో...**



కుల మతాలకు ప్రాంతాలకు అతీతంగా భారతీయులంతా ఒక్కటై ఆగష్టు 15 వ తేదీన జరుపుకునే స్వాతంత్ర్య దినోత్సవమే అతిపెద్ద పండుగని తెలుగు దేశం పార్టీ, గిరిజన విభాగం నాయకుడు తుపాకుల ప్రసాద్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గిరిజన విభాగం నాయకుడు తుపాకుల ప్రసాద్, డి.వి.నారాయణ, షేక్ జిలానీ, షేక్ షఫీ, సాజిద్, చాంద్ బాషా, మురళి, రషీద్, సచివాలయ సిబ్బంది లీలాకృష్ణ, లత, సరళ, తనూజ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ సారధ్యంలో...**



శ్రీకాళహస్తి పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్. బత్తయ్య నాయుడు శ్రీకాళహస్తిలోని పీపుల్స్ నర్సింగ్ హోమ్ నందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం శ్రీకాళహస్తి పట్టణంలోని సెయింట్ జేవియర్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, విద్యార్థులను ఉద్దేశించి ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జనార్దన్ రెడ్డి, నాగూర్ అయ్యా, గోపి, సురేష్, శివయ్యతదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**గురుకుల పాఠశాలలో...**

స్వతంత్ర దినోత్సవం సందర్భంగా అంబేద్కర్ గురుకుల పాఠశాలలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి ప్రొవిషనల్ ఎక్సైడ్ సీఐ లావణ్య కుమారి ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థి ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు మంచి భవిష్యత్తుని మీ నుండి తల్లిదండ్రులు ఆనందపడే విధంగా మంచి విద్య అందుకుని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. శ్రీకాళహస్తి అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ మాధవి లత వైస్ ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు జండా వందనం పాట పాడారు.

**బిజెపి సారధ్యంలో ...**

హర్ ఘర్ తిరంగా... ప్రతి ఇంటా జాతీయ జెండా అనే కార్యక్రమాలను బిజెపి సూచించిందని .డా.చంద్రప్ప అన్నారు. దేశభక్తి, జాతీయ ఐక్యత, సమైక్యతా భావాలను చాటిచెప్పే లక్ష్యంతో నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా మనమందరం భాగస్వాములు అవ్వాలని డాక్టర్ చంద్రప్ప పిలుపు నిచ్చారు. శీకాళహస్తి పట్టణంలోని 109వ పోలింగ్ బూత్ పరిధిలో ప్రతి ఇంటికీ త్రివర్ణ పతాకాలను డాక్టర్ చంద్రప్ప అందజేశారు.

**తొట్టంబేడు మండలంలో....**



80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా తొట్టంబేడు మండలం కొణతనేరి గ్రామ పంచాయతీ లో జాతీయ జెండాను మాజీ మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు ఎగురవేసి దేశభక్తిని చాటారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయురాలు మోనిక, సంఘ మిత్ర ఆమని, కస్తూరయ్య తదితర గ్రామస్తులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

**తొట్టంబేడు పోలీస్ స్టేషన్లో...**



80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తొట్టంబేడు పోలీస్ స్టేషన్ నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ముఖ్యఅతిథిగా బియ్యం కండ్రిక సర్కిల్ సిఐ లక్ష్మీ నారాయణ హాజరై, జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు ఎస్సై బాలకృష్ణ సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ



తొట్టంబేడు ఆగస్టు 15 ప్రభాతవార్త : తొట్టంబేడు మండలం పొయ్యి పంచాయతీ గురుకులపాలెం పాఠశాల నందు జనసేన పార్టీ నాయకులు గంథం శ్రీను స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు మరియు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది. ప్రశాంతమైన భారతదేశ నిర్మాణానికి మనమందరం కూడా అనుక్షణం తపిస్తూ బాధ్యతగా ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, గంధం శ్రీను, చైతన్య, తేజ, మహేష్, ఆరిఫ్, ప్రదీప్ కుమార్, పసల సురేష్,కల్లిపూడి వెంకటేష్, దినేష్,రమేష్ బాబు, పసల ఎలిసా, తులసి, రాజా, వంశి, గోపీచంద్,కవిత తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలి : జయచంద్రనాయుడు



తొట్టంబేడు ఆగస్టు 15 ప్రభాతవార్త : 80వ స్వాతంత్ర్య దినోత్సవాని పురస్కరించుకొని తొట్టంబేడు మార్కెటింగ్ కమిటీ మాజీ ఛైర్మన్ మండలంలోని రామచంద్రాపురం మోడల్ స్కూల్ నందు జెండా వందనం చేశారు. విద్యార్థి దశ నుంచే దేశభక్తి, త్యాగనిరతి కలిగివుండాలని, స్వాతంత్ర్య ఫలాలు సామాజంలోని అట్టడుగు వర్గాలకు చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఛైర్మన్‌తో పాటుగా పాఠశాల ఉపాధ్యాయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ ఏఈకికు ఉత్తమ సేవా పురస్కారం



తొట్టంబేడు ఆగస్టు 15 ప్రభాతవార్త : తిరుపతి జిల్లా పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో తొట్టంబేడు మండల ఇరిగేషన్ ఏఈ నాగరాజుకు విశిష్ట సేవకు గాను ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ఇరిగేషన్ శాఖలో ఆయన అందిస్తున్న సేవలను, మండల అభివృద్ధిలో చూపిస్తున్న చొరవను గుర్తించి జిల్లా యంత్రాంగం ఈ పురస్కారానికి ఎంపిక చేసింది.కలెక్టర్ వెంకటేశ్వర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఏ ఈ నాగరాజు ను జిల్లా ఎస్పీ, ఇతర జిల్లా ఉన్నతాధికారులు అభినందించారు.